జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 1 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 290 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.


అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


# ఆగస్టు 2న 'అన్నదాత సుఖీభవ'

- రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం..
- ఏపీ రైతాంగానికి ఇది నిజంగా గుడ్ న్యూస్.
- 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయదానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు
- అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది.



ప్రజాజ్యోతి అమరావతి

ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ఇది నిజంగా గుడ్ న్యూస్. 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు సీఎం. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులనూ కేంద్ర ప్రభుత్వం విడుదల - మిగతా3లో



## దేశ ప్రయోజనాలే ముఖ్యం

- ట్రంప్ టారిఫ్ ప్రకటనపై పియూష్ గోయల్
- ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది
- భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం
- "భారత్ మా మిత్ర దేశమే
- కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు



## మద్యం స్కామ్‌లో స్వాధీనం చేసుకున్న సొమ్ముపై కోర్టు కీలక నిర్ణయం

- సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు ఆదేశం
- విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని కోర్టు స్పష్టం
- మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని విచారించిన సిట్ అధికారులు
- రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఆరోపణలుచ,,



## వామ్మో.. ఇది విధ్వంసమే

- ట్రంప్ టారిఫ్‌పై శశిథరూర్
- ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని చాలా సీరియస్‌గా పరిగణించాల్సి ఉంది
- అది అమెరికాతో ఉన్న భారత వాణిజ్య ఒప్పందాన్ని విధ్వంసం, విచ్ఛిన్నం చేసే అవకాశం
- 25 శాతం భారత గూడ్స్‌పై విధిస్తూ తీసుకున్న నిర్ణయం మనల్ని ప్రమాదంలోకి నెట్టే అవకాశం



## భారత్-రష్యా బంధం.. 'ఐ డోంట్ కేర్'

- ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదు
- వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయి
- న్యూఢిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నాం
- ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుంది

## సీఎంఆర్ఎఫ్ నిధులను పక్కదోవ పట్టించారు



- చేసిన తప్పులకు పశ్చాత్తాపం లేని జగన్‌ను ప్రజలు ఎప్పటికీ క్షమించరు
- రాష్ట్రంలో ఇంకా మిగిలిపోయిన వనరులను దోచుకోవడానికే జగన్ ఆరాట పడుతున్నారు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా, చంద్రబాబు మానవత్వంతో సీఎం సహాయనిధిని పునరుద్ధరించారు.
- మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాజ్యోతి పాలకొల్లు

జగన్ ఐదేళ్ల పాలనలో సీఎంఆర్ఎఫ్ నిధులను పక్కదోవ పట్టించారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పేదలకు వైద్య సాయం అందించకుండా మానవత్వం మరిచారని మండిపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో గురువారం మంత్రి నిమ్మల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 82 మందికి రూ.61 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇంకా మిగిలిపోయిన వనరులను దోచుకోవడానికే జగన్ ఆరాట పడుతున్నారని దుయ్యబట్టారు. - మిగతా3లో

## జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు రూ.2వేల కోట్ల గ్రాంట్

- ఆమోదం తెలిపిన కేంద్రం
- పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోద ముద్ర
- నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్‌సీడీసీ రూ.20వేల కోట్లు సేకరిస్తుంది
- నిధులను కొత్త ప్రాజెక్టులు, పొంట్ల విస్తరణ, సహకార సంస్థలకు రుణాలు ఇవ్వడం, మూలధన అవసరాలను తీర్చేందుకు రుణాలు




## సింగపూర్ పర్యటనతో 45వేల కోట్ల పెట్టుబడులు



- తాము ఎంవోయూలు చేయట్లేదు, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నాం
- దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు
- "2019–24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు
- అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది.
- పెట్టుబడులు రాకుండా ఈ-మెయిల్ పంపించారు

ప్రజాజ్యోతి అమరావతి

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన విజయవంతమైందని, ఐదేళ్లలో రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. తాము ఎంవోయూలు చేయట్లేదని, నేరుగా కార్యరూపంలోకి తెస్తున్నామని చెప్పారు. పెట్టుబడులు పెట్టాలని జూమ్‌కాల్ ద్వారా ఆర్సెల్లార్ మిత్తల్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలోనే - మిగతా3లో



## భారత ఆర్థిక వ్యవస్థ క్షీణించింది

- మోదీ, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసు..
- ఐదు భారతీయ జెట్ విమానాలు కూలిపోయాయి
- ట్రంప్ తాజాగా సుంకాలు విధిస్తామని చెబుతున్నారు
- అయినా ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారు
- రాహుల్ గాంధీ విమర్శలు..!

# బాబు విషబీజాలు.. ఏపీలో ఎమర్జెన్సీ పరిస్థితులు

- రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయి
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- తన పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి
- పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉంది



ప్రజాజ్యోతి నెల్లూరు

రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు - మిగతా3లో

# దళితుడునని నేను చేసిన తీర్మానాలు అమలు చెయ్యలేదు :

వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు.




**యలమంచిలి జులై 31 ప్రజాజ్యోతి ప్రతినిధి :** దళితుడననే చిన్నచూపు చూసిన కారణంగా పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం ఇన్చార్జ్ ఎంపీపీగా నేను పనిచేసిన సమయంలో యలమంచిలి మండలంలో మిగిలి ఉన్న సుమారు 78 లక్షల రూపాయల నిధులను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ఎంపీటీసీల పరిధిలో వారి గ్రామాల అభివృద్ధి పనులకు కేటాయించి నేను తీర్మానాలు చేస్తే దళితుడు చేసిన తీర్మానాలను మనం అమలు చేయడం ఏమిటని కనీసం వాటి అమలకు పేపర్ వర్క్ కూడా పూర్తి చేయలేదని ప్రస్తుత యలమంచిలి మండలం వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు తన ఆవేదనను వ్యక్తం చేశారు.ఇంకా ఆయన మాట్లాడుతూ జులై నెల చివరి రోజు గురువారం సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని ఎంపీపీ వినుకొండ ధనలక్ష్మి ఎంపీడీవో కి ముందుగా సమాచారాన్ని ఇచ్చి ఏర్పాటు చేశారని. అయితే ఈ సమావేశాన్ని నిర్వహించకూడదనో ఏ కారణం చేతనో తెలియదు గాని ఎటువంటి సమాచారం లేకుండా చివరి నిమిషములో ఎంపీడీవో ప్రేమాన్విత సెలవు పెట్టారని డిప్యూటీ ఎంపీడీవో జేడీవి ప్రసాద్ ఎంపీపీ వినుకొండ ధనలక్ష్మికి చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.మండల తాసిల్దార్, ఎంపీడీవో తదితర శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారుల సమక్షంలో ప్రజా ప్రతినిధుల మైన మేము ఎంపిటిసిలు,సర్పంచులు కలిసి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయటానికి ముఖ్య ఉద్దేశం ప్రజా ప్రతినిధులుగా మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలు పడుతున్న ఇబ్బందులు వారి సమస్యలు వాటిని పరిష్కారం చేయడానికే తప్ప టీ కాఫీలు తాగి ఫలహారాలు తిని కాలక్షేపం చేయడానికి ఇక్కడికి రాలేదనే విషయాన్ని అధికారులు గుర్తించి పని చేయాలని సురకలంటించారు.ప్రభుత్వ అధికారులు అధికార కూటమి నాయకుల మాటలకు లొంగి వైఎస్ఆర్సిపి ఎంపీపీ,వైస్ ఎంపీపీ ఎంపీటీసీలకు, సర్పంచులకు ప్రోటోకాల్ పాటించకుండా కనీసం గౌరవం ఇవ్వటం లేదని తెలియజేశారు .మేము ప్రజల ద్వారా ఎన్నుకోబడి పదవుల్లోకి వచ్చామని ప్రజా ప్రతినిధులుగా మాపై కొన్ని బాధ్యతలు ఉంటాయని అసలు ప్రజాస్వామ్య పరిపాలనలో ఉన్నామా, నియంత పరిపాలనలో ఉన్నామా అనే విషయం అర్థం కాక అయోమయం స్థితిలో ఉన్నామని దీన్ని వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు అందరం ఖండిస్తున్నామని అన్నారు. ఎంపీపీ వినుకొండ ధనలక్ష్మి మాట్లాడుతూ :- మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా నేను ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఎటువంటి సమాచారం లేకుండా చివరి నిమిషంలో సెలవు పెట్టానని కబురు పంపించడం బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగి అయిన ఎంపీడీవో ప్రేమాన్వితకు తగదని,ఇదే కాకుండా నేను ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సుమారు ఐదు ఆరు గ్రామాల్లో శంకుస్థాపనలు,ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిగాయని వాటికి కూడా ప్రోటోకాల్ పాటించకుండా మండల ప్రథమ పౌరురాలుగా నాకు ఎటువంటి ఆహ్వానాన్ని పంపించలేదని తెలిపారు.ప్రభుత్వాలు వస్తూ పోతూ ఉంటాయి రోజులన్నీ ఎల్లకాలం ఒకేలా ఉండవని,కానీ ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటికీ ఉద్యోగులుగానే ఉండాలని ఉంచుకుని ప్రజా ప్రతినిధులను వారి వారి స్థాయికి తగ్గట్టు గౌరవించి నడుచుకోవాలని సూచించారు.

# దేశ ప్రయోజనాలే ముఖ్యం




**న్యూఢిల్లీ:** దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. “భారత ప్రయోజనాల ను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం” అని స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్లు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ ‘ట్రూత్ సోషల్’లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. “భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు”అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు స్పష్టం చేశారు. “ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది”అంటూ ఆక్షేపించారు.

# జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు రూ.2వేల కోట్ల గ్రాంట్..




రూ.2వేల కోట్ల వ్యయంతో జాతీయ సహకార అభివృద్ధి సంస్థకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. కేబినెట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. 2025-26 నుంచి 2028-29 వరకు నాలుగేళ్ల కాలానికి పథకం కోసం రూ.2వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్‌సీడీసీ రూ.20వేల కోట్లు సేకరిస్తుందని.. ఈ నిధులను కొత్త ప్రాజెక్టులు, పాంట్ల విస్తరణ, సహకార సంస్థలకు రుణాలు ఇవ్వడం, మూలధన అవసరాలను తీర్చేందుకు రుణాలు అందించేందుకు వినియోగిస్తుందని తెలిపారు. దీంతో 13,288 సహకార సంఘాల్లోని 2.9 కోట్ల మంది సభ్యులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా పాడి పరిశ్రమ, పశువులు, మత్స్య సంపద, చక్కెర, వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ వంటి వివిధ రంగాలలో కార్మికులతో పాటు మహిళల నేతృత్వంలో సహకార సంస్థలు నడుస్తున్నాయి. ఈ సందర్భంగా ఇటార్సి-నాగ్‌పూర్ నాల్గో రైల్వేలైన్‌పై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. మోదీ ప్రభుత్వం ఇటార్సీ, నాగ్‌పూర్ మధ్య నాలుగో లైన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. ఢిల్లీ-చెన్నైతో పాటు ముంబయి-హౌరాను కలిపే కారిడార్‌లో నిర్మించనుండగా.. ఇది నాలుగు దిశలను కలిపే స్థానం అని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# భారత్-రష్యా బంధం.. ‘ఐ డోంట్ కేర్’





**ఇంటర్నెట్‌డెస్క్:** భారత దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయడమే అందుకు కారణమని కూడా తెలిపారు. తాజాగా రష్యా, భారత్‌లను ఉద్దేశిస్తూ ఆయన మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ట్రూత్ సోషల్‌లో ఆయన ఓ పోస్టు పెట్టారు. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. న్యూదిల్లీతో చాలా తక్కువ వ్యాపారం చేస్తున్నామన్నారు. ఎందుకంటే భారత్ అత్యధికంగా సుంకాలు విధిస్తుందని ఆరోపించారు. ఈసందర్భంగా రష్యా, యూఎస్‌లు కలిసి ఎలాంటి వ్యాపారం చేయట్లేదని ట్రంప్ స్పష్టంచేశారు. అనంతరం ఆ దేశ మాజీ అధ్యక్షుడు దిమిత్రి మద్వెదేవ్‌పై విరుచుకుపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతుందని, అది యుద్ధానికి దారితీయొచ్చని దిమిత్రి హెచ్చరించడంపై ట్రంప్ స్పందిస్తూ.. ఆయన ఇంకా అధ్యక్షుడిననే అనుకుంటున్నారని విమర్శించారు. ఆయన ప్రమాదకరంగా ప్రవర్తిస్తున్నారని హెచ్చరించారు. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారీగా సుంకాలు విధిస్తామని భారత్‌తో సహా పలు దేశాలను ఇటీవల పలుమార్లు అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. ఈక్రమంలో ఇదే కారణాన్ని చూపుతూ.. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు, పెనాల్టీలు కూడా విధించారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూదిల్లీ ఒకటని ఆరోపించారు. ఆగస్టు 1 నుంచి ఈ నిర్ణయం అమలులోకి వస్తుందన్నారు. రష్యా నుంచి దిగుమతుల కారణంగా యూఎస్ పెనాల్టీలకు గురైన తొలి దేశం భారత్. ఈ సుంకాలపై భారత్ స్పందిస్తూ.. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఆర్.మాధవి రెడ్డి గారు మరియు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు

,జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి (వాసు) అన్న గారి ఆదేశాల మేరకు
కడప 4వ డివిజన్ టీడీపీ ఇంఛార్జి యాటగిరి రాంప్రసాద్ గారి ఆధ్వర్యంలో



**వైయస్సార్ కడప జిల్లా జూలై 31 (ప్రజా జ్యోతి)** పలు సమస్యలను ప్రజలు తెలియజేయగా పరిష్కారం చేయడం కోసం డివిజన్ లో పర్యటిస్తూ. వాసు అన్న , గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చల్లా రాజా, ఆవుల వెంకటేష్, పసుపులేటి వినోద్, బాషా, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

: ముఖ్యమంత్రి చంద్రబాబు



**బాపట్ల జులై 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అన్నదాత సుఖీభవ పథకం అమలుపై అమరావతిలో జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఈ సమావేశానికి హాజరయ్యారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రైతులకు లాభసాటి వ్యవసాయం, గిట్టుబాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ కింద నగదు పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌టిజిఎస్ అమలు, వాట్సాప్ గవర్నెన్స్ వంటివి ప్రజలకు నేరుగా సేవలందించేందుకు తీసుకున్న చర్యలుగా పేర్కొన్నారు. చెరువుల పర్యవేక్షణ, తాగు-సాగునీటి నిర్వహణపై దృష్టి పెట్టి సుస్థిర వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఇన్‌చార్జ్ గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్: 10 మందికి జైలు శిక్ష

ఉపేక్షించబోము జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరిక





**బాపట్ల జులై 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చీరాల మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మందికి చీరాల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కాత్యాయని మూడు రోజుల జైలు శిక్ష విధించారు. శిక్ష నేపథ్యంలో కోర్టు పరిసరాలు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఆదేశాలు లంఘిస్తే 15 రోజుల రిమాండ్ విధిస్తామని పేర్కొన్నారు. ఈ తనిఖీలు ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ పర్యవేక్షణలో చీరాల 1టౌన్ పోలీసులు నిర్వహించారు. బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో 10 మంది పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, వారివల్ల సంభవించే ప్రమాదాలను తగ్గించేందుకు రోజువారీ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవింగ్ నియమాలు పాటించాలన్నారు.

## నందిరాజుతోట ప్రాథమిక సహకార సొసైటీ నూతన సభ్యులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రమాణ స్వీకారం



**బాపట్ల జులై 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలంలోని నందిరాజుతోట గ్రామంలో ప్రాథమిక సహకార సొసైటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని తాతా హరిచంద్ర ప్రసాద్, పల్లప్రోలు శంకర్రావు, కోకి హరిబాబు రెడ్డిలతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల టీడీపీ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందుల బాలకోటేశ్వరరావు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాబు విషబీజాలు.. ఏపీలో ఎమర్జెన్సీ పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి

భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీడీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీడీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ



కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీడీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటున్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటికైనా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.

# లిక్కర్ కేసు... నెక్ట్స్ అరెస్టులేనా

**విజయవాడ :** లిక్కర్ కేసు దర్యాప్తు స్పీడప్ అయింది. మూడు నెలలుగా వరుస పెట్టి అరెస్టులు నడుస్తున్నాయ్. లాస్ట్‌కు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని కూడా సిట్ అరెస్ట్ చేసి జైలుకు పంపింది. ఆ తర్వాత మూమెంటమ్ ఇంకా స్పీడప్ అయినట్లు కనిపిస్తోంది. సాధ్యమైనంత త్వరగా ఈ కేసును పూర్తిగా కోర్టు మెట్లెక్కించే ప్రయత్నం జరుగుతోంది. అంతిమ లబ్ధిదారుడని చెప్తున్న వ్యక్తి టార్గెట్‌గా..పకడ్బందీగా ఆధారాలు, నగదు సీజ్‌తో లిక్కర్ కేసును సిట్ మరింత స్ట్రాంగ్ చేస్తుదంటున్నారు.ఇప్పటివరకు స్కామ్ లేదు..లావాదేవీలు లేవు..అంతా ట్రాన్సపరెంట్‌గా జరిగిందని..తమను ఇబ్బంది పెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ వస్తున్నారు వైసీపీ అగ్రనేతలు. లిక్కర్ కేసు నిందితుల అకౌంట్లు, వారి కంపెనీలకు సంబంధించి సిట్ ఇప్పటికే 62.85 కోట్లు విలువ చేసే నగదు, ఇతర వస్తువులను సీజ్ చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో 11 కోట్ల రూపాయలు పట్టుకుంది. సేమ్‌టైమ్‌లో ఏ4గా ఉన్న వరుణ్‌ను అరెస్ట్ చేసింది. లిక్కర్ కేసులో ఏ1గా ఉన్న రాజ్‌కసిరెడ్డి ఇచ్చిన ఇన్ఫోతోనే..వరుణ్ అరెస్ట్‌తో నగదు సీజ్ జరిగిందని అంటున్నారు.హైదరాబాద్ శివార్లలోని ఓ గెస్ట్ హౌస్ లో అట్టపెట్టెల్లో దాచిన నోట్ల కట్టలను ఏపీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగర శివార్లలోని కాచారం గ్రామంలో సులోచన ఫార్మ్ హౌస్ లో భారీగా నగదు దాచినట్లు అందిన పక్కా సమాచారంతో దాడులు చేసి నగదు సీజ్ చేశారు. ఈ డబ్బు లిక్కర్ స్కాంలో వచ్చిన కమిషన్ డబ్బుగా పోలీసులు చెబుతున్నారు. ఏ40 వరుణ్ ఇచ్చిన సమాచారంతో సిట్ పోలీసులు సులోచన ఫార్మ్ హౌస్‌లో తనిఖీ చేయగా 12 అట్ట పెట్టెల్లో రూ.11 కోట్లు నగదు బయటపడింది.భారీగా నగదు లభించడంతో లిక్కర్ స్కామ్‌లో సిట్‌కు పెద్ద ఆధారం దొరికినట్లు అయింది. అంతేకాకుండా సిట్ మొదటి నుంచి చెబుతున్నట్లు హైదరాబాద్ కేంద్రంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారిందని ఈ ఘటన రుజువు చేసిందని అంటున్నారు. లిక్కర్ స్కాం కేసులో ఏ1గా ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఏ40 వరుణ్ ప్రధాన అనుచరుడుగా చెబుతున్నారు. వరుణ్‌తో పాటు ఇదే కేసులో మరో ఏ12 చాణక్య లిక్కర్ స్కాంలో కమిషన్ డబ్బు వసూలు చేసేవారని సిట్ పోలీసులు చెబుతున్నారు.ఈ ఇద్దరిని గతంలోనే అరెస్టు



చేయగా, కమిషన్ కోసం వసూలు చేసిన డబ్బుపై ప్రశ్నించడంతో ఈ డంప్ బయటపడినట్లు తెలుస్తోంది. అయితే దొరికిన డబ్బు తమదని నిందితులు ఒప్పుకోకపోవచ్చు. తాము ఎలాంటి సమాచారం ఇవ్వకున్నా భయపెట్టి సంతకాలు చేయించారని కూడా రివర్స్ అలిగేషన్స్ చేయొచ్చు. ఈ నగదు సీజ్‌తోనే అంతా జరిగిపోతుందని అనుకోవడానికి అవకాశం ఏం లేదు. కానీ సిట్‌కు ఇదొక అస్త్రంగా మారొచ్చంటున్నారు.లిక్కర్ కేసులో బిగ్ బ్లాస్టింగ్ న్యూస్ రాబోతుందన్న ఊహాగానాలకు ఈ డెవలప్‌మెంట్స్ బలం చేకూరుస్తున్నాయి. పెద్దఎత్తున నగదు దొరకడంతో కీలక మలుపు తిరిగినట్లు అయింది. ఇప్పటివరకు అకౌంట్లలో ఉన్న బ్యాలెన్స్, ఆస్తులను, వస్తువులను జప్తు చేశారు సిట్ అధికారులు. ఇప్పుడు ఏకంగా 11 కోట్ల రూపాయల నగదు దొరికింది. ఇది కీలక ఆధారంగా..స్కామ్ జరిగిందని ప్రూవ్ చేయడానికి సిట్‌కు ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.అయితే ఈ పరిణామాలను బట్టి చూస్తే లిక్కర్ కేసులో త్వరలో పెద్ద తిమింగలం అరెస్ట్ పక్కా అంటూ టీడీపీ ఇస్తున్న లీకులు నిజం కాబోతున్నాయన్న టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేసింది సిట్. లిక్కర్ వ్యవహారంలో ఆయనే కీలక సూత్రధారుడని మొదటి నుంచి ఆరోపిస్తూ వస్తోన్న సిట్..9 నెలల తర్వాత ఆయన్ను అరెస్ట్ చేసింది. ఇక నెక్ట్స్ అరెస్ట్‌కు పెద్ద గ్యాప్ ఉండకపోవచ్చని అంటున్నారు. త్వరలోనే అరెస్ట్ అవుతారని ప్రచారంలో ఉన్న వారిలో ఇద్దరు వైసీపీ అగ్రనేతల వంతు కూడా రావొచ్చంటున్నారు.వైసీపీ అధినేత, ఆయనకు అత్యంత సన్నిహితుడిగా ఉండే వ్యక్తి..ఆ ఇద్దరికి ఉచ్చు బిగించే కార్యక్రమం వేగంగా జరుగుతోందన్న ప్రచారం బయలుదేరింది. అయితే అన్ని ప్రూఫ్స్ ఉన్నాయని..ఇంకా ఆధారాలు రాబట్టాల్సి ఉందని అంటున్నారు కూటమి పెద్దలు. త్వరలో మిథున్‌రెడ్డిని కస్టడీకి తీసుకుని విచారించి..ఆ తర్వాత కింగ్‌పిన్‌గా ఆరోపిస్తున్న నేతలకు నోటీసులు ఇస్తారన్న టాక్ నడుస్తోంది. ఏదైనా హైదరాబాద్ శివారులో దొరికిన నగదుతో లిక్కర్ కేసు మరో టర్న్ తీసుకోవడం పక్కా. నెక్ట్స్ సిట్ అడుగులు ఎటువైపు పడతాయో చూడాలి.

## అమరావతిలో గోపిచంద్ అకాడమి

**విజయవాడ :** ఏపీ రాజధాని అమరావతిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని భావిస్తోన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపడుతోంది. అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్ సిటీ నిర్మించనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు తన సింగపూర్ పర్యటనలో సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. అక్కడ అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు, చదువుతో పాటుగా క్రీడలలో ఎలా శిక్షణ ఇస్తున్నారనేదీ అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ కూడా ఉన్నారు. అమరావతి స్పోర్ట్స్ సిటీలో గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో.. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శన ప్రాధాన్యం సంతరించుకుంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వంటి నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అలాగే అమరావతిలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీలను ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం ఇటీవల భూములు కూడా కేటాయించింది. పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం అమరావతిలో 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఏపీ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు ఏపీలో పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ కోసం స్థలం కేటాయిస్తామని 2016లో అప్పుడు సీఎంగా ఉన్న సమయంలో చంద్రబాబు మాట ఇచ్చారు. అయితే ఆ తర్వాతి ఎన్నికలలో టీడీపీ ఓడిపోవటంతో ఇది వీలు కాలేదు. తాజాగా పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ కోసం 12 ఎకరాలు కేటాయించారు. అమరావతిలో నిర్మించనున్న అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీలోనే పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. అయితే అమరావతిలో గోపీచంద్ అకాడమీ ఏర్పాటు కోసం ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయనే చెప్పాలి. సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారు.అయితే చంద్రబాబు సింగపూర్ పర్యటనలో పుల్లెల గోపీచంద్ కూడా కనిపించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో పాటుగా గోపీచంద్ కూడా సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్‌ను అడిగి స్పోర్ట్స్ స్కూల్‌లో అందిస్తున్న ట్రైనింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.చదువుతో పాటుగా ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణను ఎలా విద్యార్థులకు అందించవచ్చనే దానిపై సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర యువతలో దాగున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోనూ సింగపూర్ స్పోర్ట్స్ మోడల్ ఎలా అనుసరించవచ్చనే దానిపై చర్చించారు.

## సింగపూర్ పర్యటనతో 45వేల కోట్ల పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి

అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్‌లు ఏపీలో ఏర్పాటు కాబోతున్నట్లు వెల్లడించారు. "2019-24 మధ్య ఏపీ బ్రాండ్‌ను జగన్ నాశనం చేశారు. అమరావతిని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని సింగపూర్ కోరింది. ఆ దేశ ప్రభుత్వం చెప్పే మాటలు వినకుండా గత ప్రభుత్వం ఒప్పందాలను రద్దు చేసింది. పారదర్శకతలో సింగపూర్ అగ్రస్థానంలో ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్ర వేశారు. అమర్‌రాజా, లులు సహా పలు కంపెనీలను జగన్ తరిమేశారు. కానీ, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, ఏపీకి చంద్రబాబు ఉన్నారు. ఐటీ పటంలో విశాఖను పెట్టాలని నిర్ణయించుకున్నాం.

**హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం**

ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా టీసీఎస్‌కు ఎకరా రూ.99పైసలకే భూమి కేటాయించాం. దీనిపై వైకాపా నేతలు కోర్టుకెళ్లారు. తక్కువ ధరకు భూముల్ని మేం హెరిటేజ్‌కు కూడా ఇవ్వలేదు.. టీసీఎస్‌కు ఇచ్చాం. ఉద్యోగాలు వస్తాయని రూ.99పైసలకే భూములు ఇస్తున్నాం. అందులో తప్పేంటి?వైకాపా తెచ్చిన పెట్టుబడులకంటే మా ప్రభుత్వం 14 నెలల్లో తెచ్చిన పెట్టుబడులే ఎక్కువ.

**పెట్టుబడులు రాకుండా ఈ-మెయిల్ పంపించారు**

ఏపీకి పెట్టుబడులు రాకుండా సింగపూర్ అధికారులకు మురళీ కృష్ణ అనే వ్యక్తి ఈ-మెయిల్ పంపించారు. రేపోమాపో ఏపీలో ప్రభుత్వం మారిపోతుందని అందులో పేర్కొన్నారు. మురళీకృష్ణకు వైకాపా నేతలతో సంబంధాలున్నాయి. పెట్టుబడుల కోసం తమిళనాడులో డీఎంకే, ఏఐడీఎంకే కలిసికట్టుగా పనిచేస్తాయి. ఏపీలో మాత్రం పెట్టుబడులు రాకుండా కంపెనీలకు వైకాపా లేఖ రాస్తుంది. ఇలా లేఖలు పంపితే పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకొస్తారు?ఇలా చేస్తే నష్టపోయేది తెలుగువారే"అని మంత్రి లోకేశ్ అన్నారు.

## మద్యం స్కామ్‌లో స్వాధీనం చేసుకున్న సొమ్ముపై కోర్టు కీలక నిర్ణయం




**విజయవాడ :** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది. మరోవైపు మద్యం కుంభకోణంలో ప్రమేయమున్న రాజ్ కసిరెడ్డి, గోవిందప్ప బాలాజీతోపాటు మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌తోపాటు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిని ఇప్పటికే అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు వారిని విచారించారు. వాటి ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో బునేటి చాణక్య, వరుణ్, వినయ్ తదితరులు ఉన్నారు. ఇంకోవైపు.. ఎన్నికల ఫలితాల్లో కూటమి గెలవడంతో.. ఈ కేసుతో ప్రమేయమన్న పలువురు విదేశాలకు వెళ్లిపోయారు. వారిని సైతం వెనక్కి తీసుకు వచ్చేందుకు సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. అదీకాక.. రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. అందులో రూ. 11 కోట్లను నిన్న సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారు: మాణికం ఠాగూర్

**అమరావతి:** ఏపీ మాజీ సీఎం, వైకాపా అధినేత జగన్ ఓ అవినీతి శాస్త్రవేత్త అని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణికం ఠాగూర్ వ్యాఖ్యానించారు. మద్యం ముడుపుల కేసులో రూ.11 కోట్లు దొరకటంపై ఆయన స్పందించారు. "తొలి విడతలో రూ.11 కోట్ల మద్యం ముడుపులు పట్టుబడ్డాయి. జగన్ చేసిన దోపిడీ నగదు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉంది. మొత్తం రూ. 3,500 కోట్ల స్కామ్ జరిగింది. మద్యం ముడుపులతోనే సినిమాలు, ఆస్పత్రులు నిర్మించారు. ఆ డబ్బుతోనే షెల్ కంపెనీలు ఏర్పాటు చేశారు. ఈ కుంభకోణంలో మనీలాండరింగ్ జరిగింది. జగన్ పరిపాలన చేయలేదు.. అవినీతి ముఠాను నడిపారు. "అని విమర్శలు గుప్పించారు.

## ఆగస్టు 2న 'అన్నదాత సుఖీభవ'

-మొదటిపేజీ తరువాయి

చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000లను 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయనుంది. కాగా, ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు.

రాజధానిపై సమీక్ష..

ఏపీ రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ప్లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతోపాటు అమరావతిలో బయోడైవర్సిటీ ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## సీఎంఆర్‌ఎఫ్ నిధులను పక్కదోవ పట్టించారు

-మొదటిపేజీ తరువాయి

చేసిన తప్పులకు పశ్చాత్తాపం లేని ఆయన్ను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మండిపడ్డారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నా, చంద్రబాబు మానవత్వంతో సీఎం సహాయనిధిని పునరుద్ధరించారని గుర్తుచేశారు. జగన్ హయాంలో ఆస్పత్రుల యాజమాన్యాలకు చెల్లించాల్సిన నిధులను సైతం కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర విధ్వంసంతో పాటు ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని విమర్శించారు

# ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్.**


**బద్వేల్ జులై 31 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగాన్ని కాపాడాలని బుధవారం బద్వేల్ లో 30,31 తేదీలో ప్రభుత్వ ఉద్యోగుల కార్యాలయంలో జరిగిన ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిగ్రీ విద్యార్థులకు ఫీజు రీయిమెంట్స్ కల్పించాలని మేజర్ మైనర్ డిగ్రీ విధానంలో కొనసాగుతున్నాయో ఆ మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని మండలానికి ఒక జూనియర్ కాలేజ్ అని ఏర్పాటు చేసి అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాం పీజీ విద్యార్థులకు జీవో నెంబర్ 77,ను రద్దుచేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రీమిక్స్ కల్పించాలని తల్లికి వందనం ప్రతి విద్యార్థికి అమలు చేసి ఎన్నికల హామీలు నెరవేర్చాలని వారన్నారు అదేవిధంగా ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో 9 రకాల స్కూల్ ఏర్పాటు చేయడమనేది దారుణమని ప్రాథమిక స్థాయి నుంచే విద్యా వసూలు నాశనం చేసే విధంగా ఇవాళ మొత్తం కార్పొరేట్ ప్రైవేట్ వ్యవస్థలకు అప్పచెప్పే విధంగా ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు ఈ రోజున తొమ్మిది రకాల స్కూళ్లను ఏర్పాటు చేస్తామని చెప్పడం దారుణమని దాని ద్వారా పూర్తిగా ప్రాథమిక స్థాయి నుండే విద్య మొత్తం పేద మధ్యతరగతులకు అందుకపోతుందని ప్రైవేట్ కార్పొరేట్ సెక్టార్ కి పిల్లలు వెళ్లే అవకాశం ఉంటుందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించి తొమ్మిది రకాల స్కూళ్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రైమరీ స్కూల్ విధానం హై స్కూల్ విధానంగా నిర్వహించాలని రెండు రకాలుగా నడుస్తున్నాయి ప్రాథమిక పాఠశాలగా హైస్కూల్ విధానంగా కొనసాగించాలని పాఠశాల మౌలిక వసతులు కొనసాగించాలని సంక్షేమ ఆస్తులకు సొంత భవనాలు కేటాయించి వాళ్ళ మెస్ చార్జీలను 3000 పెంచాలని విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించి వారు ఉన్నతకు ప్రభుత్వం తోడ్పడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. బద్వేల్ పట్టణంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులందరూ ప్రైవేట్ కళాశాలలో ఫీజులు కట్టి కట్టుకోక అవస్థలకు గురవుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏదైతే ఎన్నికల సందర్భంగా తల్లికి వందనం ప్రతి విద్యార్థికి అమలు చేస్తామని చెప్పి ఈరోజుకి ఇంటర్మీడియట్ గానీ స్కూల్ పిల్లల గాని ఏ ఒక్కరికి పూర్తిస్థాయిలో తల్లికి వందనము జరగట్లేదని ఏదైతే యోగోళం పాదయాత్ర సందర్భంగా సూపర్ సిక్స్ హామీల్లో ఎన్నికలలో మేనిఫెస్టోలో మీరు పొందుపరిచారు కాబట్టి పూర్తిస్థాయిలో తల్లికి వందనం




15000 విడుదల చేయాలని ప్రతి విద్యార్థికి విద్యార్థినికి తల్లికి వందనాలు చేసి మీరు ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలతో పాటు నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీని పీజీ కాలేజీని ఏర్పాటు చేయాలని ప్రతి మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలన్నారు వీటిని అమలు చెయ్యాలని లేనిపక్షంలో వీటిలో అమలు సాధనకై విద్యార్థులందరితో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించేందుకు కూడా ఎస్ఎఫ్ఐ ఎనకాడదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎద్దు రాహుల్, వీరపోగు రవి, జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, అజయ్, జిల్లా కమిటీ సభ్యులు మోహన్, సుమంత్, సుశాంత్, లోకేష్, కమిటీ నాయకులు అరవింద్, శివ, మల్లీ, చందు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి లో విజ్ఞాన భారతి హై స్కూల్ కి 65000 డొనేషన్
## తుమ్మలపల్లి రమేష్ చేతులుగా మీదుగా అందజేసిన పాబోలు స్వామి





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కిర్లంపూడి స్థానిక విజ్ఞాన భారతి హై స్కూల్ కి పర్నిచర్ నిమిత్తం 65 వేల రూపాయలు విశ్వహిందూ పరిషత్ జగ్గంపేట ప్రఖండ అధ్యక్షులు మరియు జనసేన పార్టీ నాయకులు శ్రీ పాబోలు స్వామి అందజేశారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో తుమ్మలపల్లి రమేష్ గారు చేతుల మీదుగా హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు గాజి శ్రీనివాస్ గారికి అందించడం జరిగింది. సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పాబోలు స్వామి గారు హై స్కూల్ కి ఫర్నిచర్ నిమిత్తం 65000 ఇచ్చారని, పాబోలు స్వామి గారి లాంటి సేవ చేసే వ్యక్తి మా జనసేన లో ఉండటం మాకు గర్వం గా ఉందని అన్నారు. కార్యక్రమంలో ముక్కు సుబ్రహ్మణ్యం, బాధంపూడి సూర్యనారాయణ మూర్తి,దాడి సూరిబాబు,ఎల్లపు దొరబాబు, గంధం ప్రభాకర్, చిక్కాల కల్కి భగవాన్, పాబోలు కృష్ణ,యోగేశ్వరరావు ఇతరులు ఉన్నారు

# కార్పొరేషన్ లో అవినీతిపై నిజాయితీ అధికారి చేత సమగ్ర విచారణ జరిపించాలి.

**ఆగస్టు 4 న కడప కార్పొరేషన్ ఎదుట సిపిఎం ఆందోళన.**
**సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్.**

**వైయస్సార్ కడప జిల్లా జూలై 31 (ప్రజా జ్యోతి)** కడప కార్పొరేషన్ లో జరుగుతున్న చెత్త పన్ను వసూలు, కుక్కల ఆపరేషన్, ఫుట్ పాత్ వసూళ్లు, అడిషనల్ కార్మికుల సంఖ్య, వేతనాలపై నిజాయితీ గల అధికారి చేత సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. గురువారం నాడు కడప నగరంలోని మృత్యుంజయకుంటలో ఉన్న సిపిఎం పార్టీ ఆఫీసు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇంటి నుండి వసూలు చేసే చెత్త పన్ను లు రద్దు చేసిందని, కానీ అపార్ట్మెంట్లు, హెటళ్లు, హాస్పిటల్, షాపింగ్ మాల్స్, వస్త్ర పరిశ్రమలు లాంటి వాణిజ్య, వ్యాపార సంస్థల నుండి వసూలు చేస్తున్న చెత్త పన్ను వసూళ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందన్నారు. ఈ అవినీతిలో చిన్న చౌక్ జోన్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఇరామియా, 2 టౌన్ జోన్ మార్కెట్ నాగ సుబ్బయ్య, లక్ష్మీ నారాయణ, శ్రీనివాసులు, సునీల్, 21 వ డివిజన్ మేస్త్రీ రవి తో పాటు దాదాపు 30 మంది సానిటరీ సెక్రెటరీ, ఇన్స్పెక్టర్ ల పాత్ర కీలకంగా ఉందని తెలిపారు.వీరితో పాటు హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ పాత్ర కీలకంగా మారిందని, అతన్ని ఉద్యోగం నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. చెత్త పన్ను వసుళ్ళలో కీలకంగా వ్యవహరిస్తున్న అధికారులతో పాటు కుక్కల ఆపరేషన్, ఫుట్పాత్ వసూళ్లు, అడిషనల్ కార్మికుల జీతాల విషయంలో అవినీతి జరుగుతోందన్నారు. ఇదే కాకుండా ప్రజలకు సంబంధించిన పన్నుల విషయంలోనూ, బిల్డింగ్ పర్మిషన్ విషయంలోనూ, నీటి కనెక్షన్ల మంజూరు విషయంలోనూ పెద్ద ఎత్తున అవినీతి కొనసాగుతుందని ఆయన తెలిపారు . దీన్ని అరికట్టేందుకు జిల్లా అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




చేస్తూ ఆగస్టు నాలుగో తేదీన కడప కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిపిఎం కడప నగర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టాలని నిర్ణయించామన్నారు.ఈ ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం నగర కమిటీ సభ్యుడు చంద్రారెడ్డి, కుమారస్వామి రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# అధిష్టానం నిర్ణయమే ఫైనల్

**పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల పోటీపై**
**ఇన్చార్జి మంత్రి సవిత**

**పులివెందుల జూలై 31 (ప్రజా జ్యోతి)** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడంపై పార్టీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో గురువారం ఉదయం నియోజక వర్గ పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోటీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో జెడ్పీటీసీ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మృతిచెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైందన్నారు. ఉప ఎన్నికల్లో పోటీపై టీడీపీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఆదేశానుసారం నడుచుకుంటామని స్పష్టంచేశారు. ఉప ఎన్నికల్లో పోటీకి టీడీపీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల బరిలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణిని గాని, ఆయన తమ్ముడిని గాని బరిలో నిలపాలని నియోజ వర్గ నేతలు, కార్యకర్తలు



నిర్ణయించారన్నారు. ఇదే విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళతామని, సీఎం చంద్రబాబునాయుడు తీసుకునే నిర్ణయం మేరకు పోటీపై స్పష్టత వస్తుందని వెల్లడించారు. శు క్రవారమే నామినేషన్లకు చివరి రోజని, నేటి సాయంత్రంలోగా అధిష్టానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఇన్చార్జి మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పాల్గొన్నారు. అంతకుముందు పులివెందులకు చేరుకున్న ఇన్చార్జి మంత్రి సవితకు తెలుగు తమ్ముళ్ల ఘన స్వాగతం పలికారు.

## సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలి

**:డిప్యూటీ ఎంపీడీవో టి మూర్తి బాబు.**
**ప్రతి నెల చివరి రోజు కచ్చితంగా సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించాలి.**
**ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు,అభివృద్ధికి అధికారులు పాటుపడాలి.**




**పాలకొల్లు జులై 31 ప్రజాజ్యోతి ప్రతినిధి :** నేడు సమాజంలో విచ్చలవిడిగా పెచ్చురిల్లి పోతూ,సాటి మనిషిని,మనిషిగా చూడలేని అంటరానితనాన్ని రూపుమాపాలని పశ్చిమగోదావరి జిల్లా,పాలకొల్లు మండలం డిప్యూటీ ఎంపీడీవో టి.మూర్తి బాబు కోరారు.గురువారం పూలపల్లి గ్రామపంచాయతీలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ తహసిల్దార్ ఎన్.బి.కె దుర్గ,డిప్యూటీ ఎంపీడీవో టి మూర్తి బాబు, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాముల రజిని,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వివి శ్రీహరి రాజు, సాంఘిక సంక్షేమ శాఖ నుండి శ్రీకాంత్,హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు పాముల రజనీ మాట్లాడుతూ నిమ్న జాతుల వారిని కించపరిచినట్లు ఎవరైనా మాట్లాడితే అట్టివారు చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని పేర్కొన్నారు.ప్రతి నెల చివరి రోజున కచ్చితంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు సూచించారు.అంతేకాకుండా ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు, ఎస్సీ కాలనీల అభివృద్ధికి అధికారులు పాటుపడాలని తెలియజేసి ముఖ్యంగా గ్రామ పంచాయతీల నిధుల నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ ఏరియాలో అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు కృషిచేయాలని అన్నారు. కాగా సివిల్స్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహణకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పంచాయతీ సీనియర్ కార్యదర్శి పాల శారద శ్రీనివాసుని అధికారులు,కూటమి ప్రభుత్వ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆచారి,చాంద్ రాజు,గబ్బిడి స్వామి, గోనేడ రామకృష్ణ,జనసేన నాయకులు,నల్లం రఘు,షేక్ మీరా సాహెబ్,కళ్యాణం శ్రీను, విఆర్ఓ.సుజాత,తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట పట్టణంలోని ఇన్ఫెంట్ జీసస్ హైస్కూల్ పైన చర్యలు తీసుకోవాలి

**ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్, ఐఐటి క్లాసులతో ఇష్టానుసారంగా పాఠశాల టైమింగ్స్ లలో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యం..**
**పిఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో శ్రీధర్ రావు గారికి వినతి**




**రాజంపేట జూలై 31 (ప్రజా జ్యోతి)** ఇష్టానుసారంగా పాఠశాల టైమింగ్స్ లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్న ఇన్ఫెంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో గురువారం నాడు అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీధర్ రావు గారికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ. అన్నమయ్య జిల్లా, రాజంపేట పట్టణంలో ఉన్నటువంటి ఇన్ఫెంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 6వ తరగతి, 7వ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్కూల్ అయిపోయిన తర్వాత 4:30 నుంచి 6:30 వరకు ఐఐటి క్లాసులు నిర్వహిస్తున్నారని, ఒక్కొక్క విద్యార్థి దగ్గర 2000/- రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. 8వ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు ఉదయం 6 నుంచి 7:30 వరకు ఐఐటి క్లాసులు నిర్వహిస్తున్నారు. 9వ తరగతి విద్యార్థులకు సాయంత్రం 5 నుంచి 8 వరకు ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహిస్తూ, ఇందుకోసం గాను ఒక్కొక్క విద్యార్థి దగ్గర 5500/- రూపాయలు వసూలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల సమయంలో స్టడీ అవర్స్ నిర్వహించుకోవాలని కానీ విద్యార్థులను మానసికంగా వేధిస్తూ ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 వరకు స్కూల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు ఇంటికి చేరుకోవాలంటే రాత్రి 8:30 అవుతుందని వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని వారు మండిపడ్డారు, ఇదేంటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తే విద్యార్థులకు టీసి ఇచ్చి పంపిస్తామని పాఠశాల యాజమాన్యం వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, ఎంఈఓ ఆఫీస్ పక్కనే ఆ పాఠశాల ఉన్నప్పటికీ ఎంఈఓ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు,కావున తక్షణమే ఇన్ఫెంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పైన కఠినంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ రాజంపేట పట్టణ నాయకులు సంతోష్,కేశవ, సాయిచందు,సలాం, మౌనీష్ పాల్గొన్నారు..

## బద్వేల్ ప్రాంతంలో ఉన్నటువంటి వికలాంగులకు హా లింకు కంపెనీ సహాయం.



**గోపవరం జూలై 31 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ ప్రాంతంలో ఉన్నటువంటి దివ్యాంగ సోదరి సోదరులారా 05/08/2025 వ తేది మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు హాలింకో కంపెనీ వారి సహకారంతో వికలాంగుల ఉపకరణాలకు సంబంధించిన క్యాంపు నిర్వహించడం జరుగుతున్నది. ఈ యొక్క క్యాంపుకు దివ్యాంగులు అందరు కూడా హాజరై ఉపకరణాలకు సంబంధించినటువంటి వాటిని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయడమైనది ఇందులో భాగంగా బద్వేల్ మున్సిపల్ కమిషనర్ గారు మరియు ప్రభుత్వ అధికారులు అలింకో కంపెనీ అధికారులు అలాగే విభిన్న ప్రతిభావంతుల సంఘం ప్రతినిధులు పాల్గొంటారు మీరు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే మీరు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు , అంగవైకల్య సర్టిఫికెట్టు ,యు డి ఐ డి కార్డు, కుల ధ్రువీకరణ పత్రము ఆదాయ ధ్రువీకరణ పత్రము, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, రేషన్ కార్డు, మీ వ్యక్తిగత మొబైల్ నెంబర్ తప్పనిసరిగా రెండు సెట్లు జిరాక్స్ తో కలిసి హాజరుకావాలని తెలియజేయడమైనది ఇట్లు విభిన్న ప్రతిభావంతుల సంఘం బద్వేల్ కమిటీ.. ఈ ఆహ్వాన కమిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్, సభ్యులు చింతకుంట రఫి బద్వేల్ టౌన్ అధ్యక్షులు, గొడుగునూరు బాలరాజు ఏరియా అధ్యక్షులు, సలహాదారులు గంగనపల్లి మురళి, మహిళా సంఘం అధ్యక్షురాలు ఎడ్లపల్లి నాగమణి, సభ్యులు మనోజ్ పృథ్వీరాజ్, చెన్నయ్య, లక్ష్మీపాలెం గురవయ్య, తదితరులు పాల్గొన్నారు..


# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**వైయస్సార్ కడప జిల్లా జులై 31(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఆగస్టు 1 తేదీన జమ్మలమడుగు మండల పర్యటన ఖరారైందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ మేరకు ముఖ్యమంత్రి ఒక్కరోజు పర్యటన వివరాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా.. గూడెం చెరువు గ్రామంలో లబ్దిదారు గృహానికి వెళ్ళి పింఛన్ల పంపిణీ, ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో స్థానిక నేతలతో భేటీ అవుతారు. అనంతరం గండికోటలో పలు అభివృధి, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.

**షెడ్యూల్‌జి**

శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి విజయవాడ ఎయిర్పోర్ట్ కు 10:55 గంటలకు చేరుకొని, అక్కడి నుండి 11.00గం లకు ప్రత్యేక విమానంలో బయలుదేరి కడప విమానాశ్రయానికి 11.45 గంటలకు చేరుకుంటారు. 11.55గం లకు హెలిక్యాప్టరులో బయల్దేరి.. మధ్యాహ్నం 12.15 కు జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోనీ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. ఆయనకు అక్కడ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, స్వాగతం పలికిన తర్వాత అక్కడి నుంచి రోడ్డు మార్గాన 12.25గం లకు గూడెంచెరువుకు చేరుకుంటారు. 12.45 వరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిస్తారు. 12.50గం లకు గూడెంచెరువులోని ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. 2 గంటల వరకు ఆ కార్యక్రమంలో పాల్గొంటారు. 2 నుంచి 2.30 వరకు విశ్రాంతి తీసుకుంటారు. 2.30కి బయల్దేరి 2.35కు నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాల్ చేరుకొని 3.35 వరకు అక్కడి స్థానిక కేడర్ నేతలతో సమావేశం అవుతారు. అనంతరం తిరిగి జమ్మలమడుగు హెలిపాడ్ వద్దకు 3.40 కి చేరుకొని అక్కడి నుండి 3.45కు హెలిక్యాప్టరులో బయల్దేరి 3.55 గంటలకు గండికోట హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. 4 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 4.05 గంటలకి గండికోట వద్దకు చేరుకుంటాను. అక్కడ ఓబెరాయ్ హెూటల్, జార్జ్ వ్యూ పాయింట్, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం సాయంత్రం 4:35 గంటల నుండి 5:25 గంటల వరకు జెకె రిసార్ట్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన స్టేక్ హెూల్డర్స్,



ప్రాజెక్టు డెవలపర్లతో సమావేశం నిర్వహిస్తారు. 5.30 గంటలకు గండికోటలో బయల్దేరి 5.50కి కడప విమానాశ్రయం చేరుకుంటారు. 6 గంటలకు కడప నుంచి బయలుదేరి 6:40కి గన్నవరం ఎయిర్పోర్ట్ కు చేరుకునీ.. రాత్రి 7.10 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# గుట్టను దారిని కబ్జా చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ( ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్**

**గాలివీడు జూలై 31 (ప్రజా జ్యోతి)** గుట్టను దారిని కబ్జా చేసి మిగతా రైతులను ఇబ్బందులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ డిమాండ్ చేశారు గురువారం కొర్లకుంట గ్రామం పుల్లారెడ్డి గారి పల్లి చెరువు మరువ గుట్ట వద్ద సర్వేనెంబర్ 432లో 1999లో మూడు ఎకరాల 22 సెంట్లు మద్దిరాల గంగులమ్మ పేరుతో పట్టా ఆన్లైన్ గుట్టు చప్పుడు కాకుండా చేయించుకోవడం జరిగిందన్నారు అయితే 2009 వరకు ఆ విషయం మిగతా రైతులకు తెలియదన్నారు కానీ 2010లో ఆ విషయం తెలుసుకున్న రైతులు పిటిషన్ వేయడం జరిగింది అన్నారు అప్పట్లో ఉన్నటువంటి గవర్నమెంట్ రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి 2014లో అన్ని విషయాలు తెలుసుకొని ఆ పట్టాను రద్దు చేయడం జరిగిందన్నారు అంతకు మునుపు గాని ఈ రోజు వరకు కానీ మద్ది రాల గంగులమ్మకు ఎటువంటి సాగుబడి లేదు అన్నారు మద్దిరాల గంగలమ్మ కుమారులు దౌర్జన్యంగా రాజకీయ అండ దండ లతో మద్దిరాల రాజారెడ్డి విశ్వనాథరెడ్డి కలిసి మరోసారి ఆ గుట్టను ఆ దారిని కబ్జా చేయాలని ఉద్దేశంతో జెసిబి యంత్రాలతో సదును చేయడానికి ప్రయత్నం చేయగా పక్కనే ఉన్నటువంటి కొంత మంది రైతులు. అభ్యంతరం చేయగా నిలిపేశారు అనంతరం మరల ఆ గుట్టను ఆ దారిని కబ్జా చేయాలని ప్రయత్నాలు గట్టిగా జరుగుతున్నాయి అన్నారు తక్షణమే భూ కబ్జాదారుల పైన . చట్ట పరమైన చర్యలు తీసుకొని గుట్టను రక్షించి చుట్టు ఉన్నటువంటి రైతులకు వారి పొలాలకు పోవడానికి ఇబ్బందులు లేకుండా చేయాలని ఆయన కోరారు ముఖ్యంగా చెరువు మరవ గుట్ట చుట్టుపక్కల ఉన్నటువంటి రైతులకు పశువులకు మూగ జవాలకు మేత. మేపడానికి అదే విధంగా ఆ గుట్ట కిందనే ఉన్నటువంటి చెరువులో నీళ్లు తాగడానికి ఇబ్బందులు కలగకుండా చేసి ఆ దారిని ఆ



గుట్టను కాపాడాలని. ఆయన. డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )లిబరేషన్. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం రఘునాథ నాయుడు బాధిత రైతులు పాల్గొన్నారు .

# మీ సేవలు చిరస్మరణీయం

**జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని సన్మానించిన కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు**

**కడప జులై 31 (ప్రజా జ్యోతి)** సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు గురువారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జులై నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది ని శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కడప డి.ఎస్.పి గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటివరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. విధి నిర్వహణలో అప్పటి కఠిన పరిస్థితుల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం సాధారణ విషయం కాదని, నిబద్ధత, అంకితభావంతో పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్.ఐ టైటస్, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈ.సి మెంబర్ ఏప్రిన్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. పదవీ విరమణ సన్మానం పొందిన



వారు: 1. ఎ.రవిశంకర్, ఆర్.ఎస్.ఐ, డి.ఎ.ఆర్, కడప. 2. బి.ఆర్ నరసింహులు, ఎ.ఎస్.ఐ, ప్రొద్దుటూరు ట్రాఫిక్ పి.ఎస్ 3. సి.నాగశేషారెడ్డి, హెచ్.సి 1568, వల్లూరు పి.ఎస్

# విద్యుత్ స్మార్ట్ మీటర్ల విషయంలో మంత్రి మాట కూడా లెక్క చేయని అధికారుల తీరు సరైంది కాదు వామపక్షాల డిమాండ్.

**ప్రచురణార్థం**

**సామాన్యులకు పెను భారంగా మారబోతున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి.**

**నేడు సుందరయ్య నగర్ లో సంతకాల సేకరణ**

**జూలై 31 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు కోరుకుంటున్నాయని. ఆదోని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నదని దీనికి వ్యతిరేకంగా గత రెండు నెలలుగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు ఉదయం సుందరయ్య నగర్ లో స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ ప్రజల చేత సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎన్డీ రవి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి పి వెంకటరత్నం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర మంత్రి గారిది ఒక మాట అధికారుల మాటలు ఒక రకంగా ఉన్నాయని అదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను దొంగల మాదిరిగా ఇళ్లల్లో ఎవరూ లేనప్పుడు వచ్చి మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. ప్రజల అంగీకారం ఆమోదం లేనిదే మీటర్లను అమర్చవద్దని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ



గొట్టిపాటి రవికుమార్ ఈనెల 28వ తేదీ విశాఖపట్నంలో విద్యుత్ అధికారులను ఆదేశించిన, జూలై 29వ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యానంద్ మాత్రం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు త్వరగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించడం అంటే మంత్రి మాటను ఏమాత్రం లెక్క చేయడం లేదని అనుకోవాలి అని అన్నారు. మంత్రి వద్దంటుంటే ఉన్నతాధికారులు మాత్రం పూర్తి చేయాలంటున్నారు. సందట్లో సడే మియా అన్నట్టు అదాని సిబ్బంది యజమానులకు ఇళ్లల్లోకి వచ్చి మీటర్లను బిగించి వెళు తున్నారు. ఎవరైనా ప్రజలు అడ్డుపడితే బిగించవద్దు అని చెబుతుంటే వారి మాటలు లెక్కచేయకుండా మీరు విద్యుత్ అధికారులతో మాట్లాడకండి అని ఆదాని సిబ్బంది ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మీటరు మార్పు మాత్రమే కాదు విధానం మార్పు విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు కార్పొరేట్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రలో ఇది ఒక అడుగు సెల్ఫోన్ తరహాలో ఇక ముందుగా డబ్బులు చెల్లించి కరెంటు కూడా రీఛార్జ్ చేయించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ పద్ధతి వలన బడా కంపెనీలు దేశంలో 23 లక్షల కోట్లు అడ్వాన్స్ రూపంలో జనము నుండి డబ్బులు గుంజుతారని అన్నారు. రాబోయే రోజుల్లో సామాన్యుడు కరెంటు బిల్లు చెల్లించలేక చీకటిలోనే మగ్గే పరిస్థితికి ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయని ఆ పరిస్థితికి రాకూడదు అంటే స్మార్ట్ మీటర్లను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా జరిగేటటువంటి ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొవాలని వామపక్ష పార్టీలు పిలిపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి సుబ్రమణ్యాం, కే వేణుగోపాల్, పి సాయి లక్ష్మి, పి హేమలత, పి బుజ్జి, పి చిన్న, ఎం నరేంద్ర, ఎం జయంతి, రామకృష్ణ, యూశుభ, లోకేష్, సురేష్, అజయ్, సిపిఐ నాయకులు శివ, ప్రమీల సిపిఐ ఎంఎల్ నూర్ డెమోక్రసీ నాయకులు లోకేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం పోరాడుతున్న ఆర్మీ జవాన్ మచ్చ విజయభాస్కర్ కి వేధింపులకు గురి చేస్తున్న సొంత కుటుంబికులు (చిన్నన్నా)



**అన్నమయ్య జూలై 31 (ప్రజా జ్యోతి)** గాలివీడు మండలం ఎగువగొట్టివీడు గ్రామానికి చెందిన మచ్చ విజయభాస్కర్, గారి తండ్రి వెంకటసుబ్బయ్య గారి తండ్రి భాస్కర్ గారి నుంచి సంక్రమించిన ఆస్తి 15 సంవత్సరాల క్రితం పూర్తి డాక్యుమెంట్స్ ఉన్నప్పటికీ తన సొంత చిన్నాయన ఆస్తి పై కన్నేసి మా పై వేధింపులకు గురి చేస్తున్నాడని, తన తండ్రికి ఆరోగ్యం సరిగా లేదని తను లేని టైంలో తన కుటుంబంపైన దౌర్జన్యం చేస్తున్నాడని చెప్పి స్థానిక మండలంలో గాలివీడులో పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన పక్షాన, ఆ పోలీస్ స్టేషన్లో ఉండే పోలీస్ అధికారులు తన చిన్నాయన మచ్చ వెంకటేశ్వర్లు నీ పిలిపించి మందలించడం జరిగిందని .అంతటితో ఆగకుండా టి. ఈశ్వర్ అనే లాయర్ ని పెట్టుకొని మాపై అనేక అక్రమ కేసులు బనాయించడం జరిగిందని నేను సరిగ్గా విధుల్లో నిర్వహించలేకపోతున్నానని జవాన్ విజయ భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశాడు. తనపై తప్పుడు కేసులు పెట్టడం పై తనే తల్లిదండ్రులు మనోవేదనకు గురికావడం జరిగింది,ఈ మీడియా వేదికగా మంత్రి నారా లోకేష్ గారినీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు చొరవ తీసుకొని నాకు న్యాయం చేయాలని జవాన్ విజయ భాస్కర్ వేడుకోవడం జరిగింది.

## ఎంఈఓ-1లుగా గవర్నమెంట్ మేనేజ్మెంట్ స్కూల్ అసిస్టెంట్ల నియామకం సరికాదు

**ఏపీ యుఎస్**

**జిల్లా అధ్యక్షులు యం.నరసింహులు**



**లక్కిరెడ్డిపల్లి జులై 31 ( ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఎంఈఓ-1 పోస్టుల్లో గవర్నమెంట్ మేనేజ్మెంట్ లో పనిచేస్తున్న పాఠశాల సహాయకులను నియమించడం ఉమ్మడి సర్వీస్ రూల్స్ కు విరుద్ధమని ఏపీయుఎస్ జిల్లా అధ్యక్షులు యం.నరసింహులు పేర్కొన్నారు. ఈ రోజు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. అందులోభాగంగా లక్కిరెడ్డిపల్లె మండలం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, జాంద్రపల్లినందు జిల్లాఅధ్యక్షులు యం నరసింహులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఈఓ-2 స్థానంలో గెజిటెడ్ హెూదా కలిగిన జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్లు పనిచేస్తున్నారనిఇప్పుడు నాన్ గెజిటెడ్ హెూదా కలిగిన గవర్నమెంట్ మేనేజ్మెంట్ స్కూల్ అసిస్టెంట్లను ఎంఈఓ-1 స్థానంలో కూర్చోబెట్టడం తీవ్ర అన్యాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం

**పార్టీలకు అతీతంగా సంక్షేమ అభివృద్ధి అందించాం- టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు, బూత్ ఇంచార్జ్ శివకుమార్**



**రాయచోటి జూలై 31 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ( యువగళం రథసారథి) నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారి సూచనల మేరకు మాధవరం గ్రామం గుటకింద పల్లి, మదేలకుంట, రెడ్డివారిపల్లి లో బూత్ ఇంచార్జ్ శివ కుమార్ పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ఏడాదికాలంగా నెరవేర్చిన హామీలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు . ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రఘు, గురు, లక్ష్మణ్, వెంకటేష్ తెలుగుదేశం పార్టీ గ్రామకార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి

**స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు**



**చిన్నమండెం జూలై 31 (ప్రజా జ్యోతి)** గురువారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించి, ప్రజలను ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంలతో సత్కరించి సన్మానించారు.

## చాకిబండ గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి, పలువురు టిడిపి కార్యకర్తల ఇంటికి వెళ్లిన మంత్రి మండిపల్లి



**చిన్నమండెం జులై 31 (ప్రజా జ్యోతి)** గురువారం రోజు మధ్యాహ్నం చిన్నమండెం మండలం, చాకిబండ గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి పలువురు టిడిపి కార్యకర్తలను పరామర్శించి, పలువురు అభిమానులు ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.... ఈ కార్యక్రమంలో గ్రామంలోనీ టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# చంద్రగిరిలో 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' ప్రారంభం.

**జగనన్న హయాంలో సంక్షేమం.. బాబు పాలనలో సంక్షోభం..**
**అక్రమ అరెస్టులతో భాస్కర్‌ను ఎవ్వరు భయపెట్టలేరు**
**అదే అక్రమ కేసులో మోహిత్‌రెడ్డిని ఇరికించడం దుర్మార్గం**
**ప్రారంభోత్సవ సభలో జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన**





**జూలై 31 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జగనన్న పాలనలో ప్రజలకు సంక్షేమం అందింది.. బాబు ప్రభుత్వంలో సంక్షోభం తప్ప సంక్షేమం కంటికి కనిపించడం లేదు.. ఎన్నికలపుడు మాయమాటలు చెప్పడం.. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం.. అబద్ధాలతో అధికారం చేపట్టిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఏడాది గడిచినా ఒక్కటంటే ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.. అందరినీ మోసం చేశారు.. అన్ని వర్గాల ప్రజలు జగనన్నే మేలు అనుకునేలా చేస్తున్నారు.. సూపర్ సిక్స్ పథకాలను అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు ఏడాది గడిచినా ఆ ఊసే ఎత్తుకోవడం లేదు.. ఉచిత గ్యాస్ ఇస్తామన్నారు.. తుస్సు మనిపించారు.. ఇదిగో అమ్మకు వందనం అన్నారు.. ఎవ్వరికీ అందకుండా చేశారు.. ఆడబిడ్డ నిధి అన్నారు.. ఆ పథకాన్ని ఆమడదూరం చేసేశారు.. నిరుద్యోగులకు శఠగోపం పెట్టారు.. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు.. ఇలా ఒకటి కాదు.. రెండు కాదు 143 హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఒక్కటి అమలు చేయకుండా మోసం చేశారు.' అంటూ వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో గురువారం 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని భూమన చేతులు మీదుగా ప్రారంభించారు. వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు చేసిన మోసాలతో పాటు చెవిరెడ్డి కుటుంబంపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను, కక్ష సాధింపు చర్యలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలన్నారు. ఎన్నికలకు ముందు మాయమాటలు చెప్పడం, అధికారంలోకి వచ్చాక దానిని మాయచేసి మోసం చేయడానికి ప్రతిపక్షంపై నిందలు వేయడం బాబుకు వెన్నతోపెట్టిన విద్య అని విమర్శించారు. బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ అన్న కార్యక్రమంలో చంద్రబాబు మోసాన్ని ప్రజలకు బట్ట బయలు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, అప్పుడే చంద్రబాబు మళ్లీ మోసం చేశారన్న నిజం ప్రజలకు తెలుస్తుందన్నారు. జగనన్నకు అతి దగ్గరగా వున్నందునే తన తమ్ముడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టి జైలులో 44 రోజులుగా బధించారని, అదే కేసులో భాస్కర్ బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కూడా ఇరికించడం దుర్మార్గమన్నారు. ఇలాంటి విషయాలు పచ్చ పత్రికలు ముందే రాస్తాయని, ఎల్లో మీడియా ఓ కట్టు కథను అల్లుతాయని.. పోలీసుల ఆ కథను క్రమంగా అమలు చేస్తున్నారని ఆరోపించారు. పాతికేళ్లు నిండిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని జైలుకు పంపాలని ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్రలు అంతా ఇంతా కాదని, అయితే ఏ తప్పు చేయకుండా జైలుకు వెళ్లి తిరిగి వచ్చిన వారు రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదుగుతుండగా అక్రమంగా జైలుకు పంపిన వారి జీవితాలు మాత్రం పతనం కాక తప్పవని హెచ్చరించారు. అందుకు ఉదాహరణగా గతంలో సోనియాగాంధీ, చంద్ర బాబు ఇద్దరు కుట్రలు చేసి వైఎస్ జగన్‌పై 18 రకాల కేసులు పెట్టి 18 నెలల పాటు జైలులో బంధిస్తే, ఆ తరువాత బయటకు వచ్చిన జగన్ విక్రమార్కునిలా దూసుకువచ్చి ముఖ్యమంత్రి పీఠం ఎక్కారన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం మళ్లీ జగన్‌ను జైలుకు పంపుతుందని.. అందులో భాగమే ఆయన చుట్టు వున్న వారిని అక్రమ కేసుల్లో ఇరికించారన్నారు. చంద్రబాబు మోసాలు, చెవిరెడ్డి కుటుంబంపై ఆయన ప్రభుత్వం చేస్తున్న కుట్రలను చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పాల్సిన బాధ్యత పార్టీ క్యాడర్ తీసుకోవాలని సూచించారు.

**అండగా నిలబడ్డ వారందరినీ గుర్తు పెట్టుకుంటా**


చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి కుటుంబానికి కష్టం వస్తే ఆ కుటుంబానికి మేమున్నామని అండగా నిలబడి రోడ్డెక్కిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటా.. రేపు మన పార్టీ అధికారంలోకి వచ్చాక అందరికీ చేయగలిగినంత సాయం చేసి రుణం తీర్చుకుంటానని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట ఇవ్వడంతో పార్టీ నేతలు, కార్యకర్తలు నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. చంద్రగిరి నుంచి తాను ప్రాథినిత్యం వహించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని, తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఇబ్బందులు పెడుతున్నా.. ఏ మాత్రం భయపడకుండా తమకు అండగా నిలిచి అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆందోళనలు చేయడం చూస్తుంటే పార్టీ శ్రేణుల రుణం ఎన్నటికీ తీర్చుకోలేమనిపిస్తోందన్నారు. తమ కుటుంబానికి కష్టం వస్తే మీ కుటుంబంలో ఒక్కరికి భావించి ఆరు మండలాల్లో వేలాది మంది నాయకులు, కార్యకర్తలు పోరాడటం చూస్తుంటే తనకు కొండంత బలం అండగా నిలబడిందన్న ధైర్యం కలుగుతోందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంగా ఎన్ని మోసాలు చేశారో అన్నీ ప్రజలకు చెప్పే సమయం వచ్చిందన్నారు. జగనన్న ఆదేశాలు మేరకు పార్టీలో ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త తమ తమ గ్రామాల్లోకి వెళ్లి బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం ద్వారా ఈ ప్రభుత్వం చేసిన మోసం, చెప్పిన అబద్ధాలను వివరించాలన్నారు. అంతేకాక ఆ నాడు ఏం చెప్పారన్న విషయాలు అందరికీ తెలిసేలా బాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ ఆ కుటుంబం ఎంత నష్టపోయారో వివరించాలన్నారు. ఎన్నికలకు ముందు ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు ఇస్తామన్న రూ.1500లు, నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి రూ.3వేలు ఎక్కడ ఇచ్చారో నిజం చెప్పాలని నిలదీశారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి ముందుగా లబ్ధిదారులే డబ్బులు కడితే ఆ తరువాత వారి అకౌంట్లకు పంపుతామని చెప్పిన చంద్రబాబు అందరినీ మోసం చేశారన్నారు. పచ్చి అబద్ధాలు చెప్పి అందలమెక్కిన చంద్రబాబుతో పాటు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఇళ్ల వద్దకు వచ్చినపుడు చొక్కాపట్టుకుని అడగాలని సూచించారు. చివరగా రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూ ఆర్ కోడ్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, ఆరు మండలాల నుంచి వచ్చిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, సీనియర్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతి నిధులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని



**గుంతకల్లు జూలై 31 (ప్రజా జ్యోతి):** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఎన్ ప్రమీలమ్మ అన్నారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ నందు గల 5వ వార్డు సచివాలయం నందు వీఆర్ఓ చంద్రశేఖర్ అధ్యక్షతన గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశం ప్రమీలమ్మ మాట్లాడుతూ ఏ వ్యక్తి కైనా వారి హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం వార్డు టిడిపి ఇన్చార్జి ఎన్. రవికుమార్ మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు వర్గాలు వారు సోదరులతో మెలగాలని సూచించారు. ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన అతి గొప్ప వరం పౌర హక్కులని, సమాజంలోని ఉండే ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించేలా పౌర హక్కులు ఉన్నాయని ఆ చట్టాల గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని టిడిపి ఎస్సీ సెల్ పట్టణ నాయకులు సూర్య పోగుల. మల్లేష్ తెలిపారు. అనంతరం ఆర్పి జింకల సరస్వతి మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతదేశం 200 సంవత్సరాలు పరిపాలించి మనల్ని బానిసలుగా పెట్టారు. ఎందరో త్యాగాలత మనకు స్వతంత్రం సిద్ధించింది. అప్పుడు 1950 జనవరి నుంచి మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఆ రాజ్యాంగంలో ముఖ్యమైనటివి మనకు ప్రాథమిక హక్కులు ఆరు ఉన్నవి అందులో ముందుగా మొదటిది ఆర్టికల్ 14 నుంచి 18 ఆర్టికల్ వరకు సమానత్వ పు హక్కు, రెండవది 19 నుంచి 22 ఆర్టికల్ వరకు స్వేచ్ఛ స్వాతంత్రపు హక్కు, మూడవ ది ఆర్టికల్ 23 నుండి 24 పీడనాన్ని నిరోధించే హక్కు, నాలుగవది ఆర్టికల్ 25 నుండి 28 మత స్వాతంత్రపు హక్కు, ఐదవది ఆర్టికల్ 29 నుండి 30 విద్య సాంస్కృతికపు హక్కు, ఆరవది 31 నుండి 32 వరకు రాజ్యాంగ పరిరక్షణ హక్కు నా గురించి క్షుణ్ణంగా తెలియజేయడం జరిగింది. అనంతరం విఆర్ఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు హక్కలతో పాటు ప్రాథమిక విధులు కూడా పేర్కొన్న బాడ్డాయి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వార్డ్ అడ్మిన్ బి.నూర్ మహమ్మద్. ఎడ్యుకేషన్ సెక్రెటరీ పి రాజగోపాల్, వెల్ఫేర్ సెక్రెటరీ జి.నరేంద్ర, టిడిపి నాయకులు సి. శ్రీనివాసులు జింకల సూర్య ప్రసాద్, మస్తానమ్మ, లారెన్స్, మరియు కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# నిరుపేదలకు అండగా సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జులై 31 (ప్రజా జ్యోతి):** నిరుపేదల వైద్యుల ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 18వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి చేతులు మీదుగా బాధ్యత కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 18వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కుల విలువ 9, 78,221 రూపాయలు 24 మంది నిరుపేద లబ్ధిదారులకు అందించడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రంలో ఏ నియోజకవర్గా నికి ఇవ్వనంత ప్రాధాన్యత మన గుంతకల్లు నియోజక వర్గానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఇవ్వడం జరిగింది. 2,15,00,000 రూపాయలు ఇవ్వడం జరిగింది. సుపరి పాలన పర్యటనలో ఏ గ్రామానికి వెళ్ళిన ఏ వార్డులో వెళ్లిన అవ్వ తాతలు ఒకటే మాట అంటున్నారు ఒకటవ తారీఖు రాగానే నెల జీతం లాగా 4000 రూపాయలు పింఛను వస్తుందని, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారని, కడుపునిండా మూడు పూటల 15 రూపాయలకే అన్నా క్యాంటీన్ల ద్వారా కడుపు నింపుతున్న నారా చంద్రబాబు నాయుడు కి రుణపడి ఉంటామని అంటున్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకంలో ఒకటి అయినా తల్లికి వందనంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విభిన్న ఆలోచనలతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13000 చొప్పున తల్లుల ఖాతాలో జమ చేస్తున్నారని, నేడు హంద్రీనివా కాల్వ పరిమాణాన్ని పెంచి 1100 నుంచి 2600 క్యూసిక్కుల నీరు రైతుల అందుబాటులోకి తెచ్చి అనంతపురం జిల్లాను సస్యశ్యామలంగా చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎంఆర్ చెక్కులు అందుకున్న బాధితులు ఎమ్మెల్యే గమ్మనూరు జయరాంకు, గుమ్మనూరు నారాయణ స్వామికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో పౌరసరఫరాల వ్యవస్థ గాడి తప్పింది

:వందవాసి నాగరాజు



**జూలై 31 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌరసరఫరాల జిల్లా కార్యాలయంలో ఏ ఒక్కరు అందుబాటులో లేరు ఇది చాలా దుర్మార్గం బాధ్యతరాహిత్యం దీని మీద వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎం డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో ప్రతినెల 15వ తేదీ వరకు రేషన్ బియ్యం ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ అమలు కావడం లేదు అని అన్నారు .8 వ తేదీకే రేషన్ బియ్యం అయిపోయిందని షాపులో యజమానులు చేతులెత్తేస్తున్నారు వాపోయారు. ఈ పరిస్థితిని సరిదిద్దాలని జిల్లా అధికారుల దృష్టికి సిపిఐ ఎం పార్టీ తీసుకొని వచ్చింది అని అన్నారు.. రేషన్ బియ్యం లేదని తెలియజేసిన ప్రతి షాపు వద్ద ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రమణ్యం జిల్లా కమిటీ సభ్యులు బి రవి నాయకులు పి హేమలత తదితరులు పాల్గొన్నారు

## ఎంఈఓ-1లుగా గవర్నమెంట్ మేనేజ్మెంట్ స్కూల్ అసిస్టెంట్ల నియామకం సరికాదు

ఏపీ యుఎస్ పోగుల వెంకట్రామిరెడ్డిలి



**లక్కిరెడ్డిపల్లి జులై 31 ( ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఎంఈఓ-1 పోస్టుల్లో గవర్నమెంట్ మేనేజ్మెంట్ లో పనిచేస్తున్న పాఠశాల సహాయకులను నియమించడం ఉమ్మడి సర్వీస్ రూల్స్ కు విరుద్ధమని ఏపీయుఎస్ రాష్ట్ర కార్యదర్శి పోగుల వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే మరియు రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రి అయిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని క్యాంప్ ఆఫీసులో కలిసి, వినతిపత్రం సమర్పించారు. ఎంఈఓ-2 స్థానంలో గెజిటెడ్ హోదా కలిగిన జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్లు పనిచేస్తున్నారని, ఇప్పుడు నాన్ గెజిటెడ్ హోదా కలిగిన గవర్నమెంట్ మేనేజ్మెంట్ స్కూల్ అసిస్టెంట్లను ఎంఈఓ-1 స్థానంలో కూర్చోబెట్టడం తీవ్ర అన్యాయమని ఆయన, మంత్రి గారికి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ యుఎస్ నాయకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయునికి ఘన సన్మానం

**గూటాల ఎంపీపీ స్కూల్ పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు అనిపెద్ది వీర బ్రహ్మ వెంకట సుబ్రహ్మణ్య ప్రసాద్ పదవీ విరమణ**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జులై 31** పోలవరం మండల కేంద్రంలోని గూటాల ఎంపీపీ స్కూల్ పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు అనిపెద్ది వీర బ్రహ్మ వెంకట సుబ్రహ్మణ్య ప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమం గురువారం ఎంపీపీ స్కూల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అనిపెద్ది వీర బ్రహ్మ వెంకట సుబ్రహ్మణ్య ప్రసాద్ అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. గూటాల ఎంపీపీ స్కూల్ నందు అందించిన సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా అనిపెద్ది వీర బ్రహ్మ వెంకట సుబ్రహ్మణ్య ప్రసాద్ మాట్లాడుతూ...తనకు ఉపాధ్యాయులు అంటే ఎంతో అభిమానం అని ఇలాంటి వృత్తి లో రాణించడం ఆ ఉపాధ్యాయుడు చేసుకున్న అదృష్టమన్నారు . ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్ దిశానిర్దేశం చేయడంలో కీలకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు అనిపెద్ది వీర బ్రహ్మ వెంకట సుబ్రహ్మణ్య ప్రసాద్ ను పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

## హామీలన్నింటిని అమలుచేస్తున్నాం!

సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి



**సారవకోట, జూలై 31, ప్రజా జ్యోతి న్యూస్** ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం క్రమంతప్పకుండా అమలుచేస్తుందని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు క్లస్టర్-6 ఇంచార్జి కత్తి'రి వెంకటరమణ అన్నారు. స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి గారి ఆదేశాలు మేరకు ఉదయం 6-00 గంటల నుండి 11-00 గంటల వరకు ఆవలింగి గ్రామం లో 120 గృహాలు మరియు మధ్యాహ్నం 2-15నిముషాలు నుండి 7-30 వరకు చీడిపూడి (బూత్ నెంబర్ 178) 80 గృహలకు స్వయంగా వెళ్లి "మై టీడీపీ యాప్"లో స్వపరిపాలనలో తొలి అడుగు రిజిస్ట్రేషన్ చేయటం జరిగింది. సీఎం చంద్రబాబు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమల్లోభాగంగా ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని సీఎం చంద్రబాబు దర్శిలో ప్రారంభిస్తారని చెప్పారు. ఇదే నెల 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే రూ.2,800 కోట్లు రూపాయలు వృద్ధులకు, దివ్యాంగులకు నెలకు కేటాయించి ఇచ్చిన మాట ప్రకారము అమలు చేయడము,అర్హత ఉన్న వారికీ 3 ఉచిత గ్యాస్ సిలిండర్స్ సంవత్సరానికి రూ.2601 కోట్లు కేటాయింపు,తల్లికి వందనం ద్వారా 78 లక్షలు మందికీ రూ. 15,000 ఒక్కొక్కరికి,దీంతో సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు పూర్తిగా అమలుచేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని సారవకోట కూడా మండల టిడిపి అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు దక్కోజి కోటేశ్వరరావు, బి ధనుంజయానాయుడు, ఎన్. జనార్దన్, ఎస్ శ్యాం, ఎమ్ లక్ష్మణ్, బి భాస్కర్, కె రామారావు తదితరులు పాల్గున్నారు.

# పట్టిసీమ పంచాయతీ బంగారం పేట లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న... ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 31** పోలవరం మండలం పట్టిసీమ పంచాయతీ బంగారం పేట లో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "సుపరిపాలన తొలిఅడుగు" ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ , పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలతో కలిసి కరపత్రాలు ఆవిష్కరణ చేసిన అనంతరం డోర్ టూ డోర్ కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించటం జరిగింది. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15 వేలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు, కిడ్నీ, కాలేయం, తలసిమియా బాధితులకు 10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15 వేలు ఇస్తున్నారు అని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బొద్దు కృష్ణ, పంచాయతీ ప్రెసిడెంట్ సబ్బవరపు శ్రీరామ్ మూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నునకాని రాంబాబు, రెడ్డి మురళి, రెడ్డి సీతారామ్, నౌడు నాగేశ్వరావు, కర్రీ సుబ్రహ్మణ్యం కర్రీ వెంకటేశ్వరరావు, ఎస్వీ యస్ ప్రసాద్, పప్పుల చంద్రశేఖర్, పూడి సత్యనారాయణ, ఆకుల రాజా, మంగిన కొండ,



వులవాల శ్రీను, పోతుల శ్రీను, నల్ల రాంబాబు, పాదం ప్రసాద్, రెల్లి కొండబాబు, పిల్లి. నాగరాజు తెలగంశెట్టి నాగేశ్వరావు, దాకే ఆనంద్, చిన్నం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పశు వైద్య సిబ్బందితో సమీక్ష చేస్తున్న జిల్లా పశుగ నాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహణాధికారి

డాక్టర్ సత్య ప్రకాష్.

**పాతపట్నం జూలై 31, ప్రజా జ్యోతి న్యూస్** సెక్స్ సార్టెడ్ సేమన్ పట్ల రైతుల్లో అవగాహన పెంచాలని పశువైద్య సిబ్బందిని జిల్లా పశుగణాభివృద్ధి కార్యనిర్వహణాధికారి డాక్టర్ సిహెచ్. సత్య ప్రకాష్ కోరారు. పాతపట్నం, మెలియాపుట్టి మండలాల పశువైద్యాధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలు జాతి ఆడ దూడలు పుట్టడానికి అవకాశం కల్పిస్తున్న సెక్స్ సార్టెడ్ సేమన్ పట్ల పాడి రైతుల్లో అవగాహన పెంచాలని, తద్వారా పాడి రైతు ఆర్థికంగా ఎదగడానికి సూచనలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో 40,000 సెక్స్ సార్టెడ్ సేమన్ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 15 వేల డోసులు వివిధ మండలాల్లో పశువైద్య కేంద్రాలకు సరఫరా చేసినట్లు చెప్పారు .రానున్న రోజుల్లో మిగిలిన డోసులు సరఫరా చేయడానికి ప్రణాళికలు చేసుకున్నట్లు వివరించారు. సెక్స్ సార్టెడ్ సేమన్ వల్ల 90 శాతం ఆడ దూడలే పుడతాయని, ఈ దూడలు పుష్టిగా ఉండి రానున్న రోజుల్లో మంచి పాడిపశువులుగా మారే అవకాశం ఉందని చెప్పారు. దీనివల్ల రైతుకు కొత్తగా ఎక్కువ ఖరీదుకు పాడి పశువులు కొనే అవసరం ఉండదని చెప్పారు .మే నెల వరకు ఈ సేమన్ ధర 500 రూపాయలు ఉన్నదని, జూన్ నెల నుండి 150 రూపాయలకు ఈ సేమన్ పశు వైద్య కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. పశు వైద్య సిబ్బంది ఆరోగ్యకరమైన పశువులకు ఈ సేమన్ ఉపయోగించి మేలు జాతి ఆడదూడలు పుట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు .భారత్ పశు ధన్ యాప్ లో కృత్రిమ ఉత్పత్తి ఇంజక్షన్లు, చూడు తనిఖీలు, దూడ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతి మండలానికి ఒక ఉచిత పశువైద్య శిబిరాన్ని , దూడల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు మాట్లాడుతూ




బ్లాంకెట్ సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలని, అలాగే పి ఫోర్ కార్యక్రమంలో బంగారు కుటుంబాలను గుర్తించి వారిని మార్గదర్శకులకు అనుసంధానం చేయాలన్నారు. ఈ సమీక్షలో పశువైద్యాధికారులు డాక్టర్ బి.శ్రీవాణి ,డాక్టర్ పి.అనిల్, డాక్టర్ కే.మౌనిక, పాతపట్నం మెలియాపుట్టి మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ప్రయోజనకరం

**- ప్రతీ ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించుకోవాలి**
**- ఏ.డి. ఏ వడ్డాది శ్రీనివాస రావు**

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతీ ఒక్క రైతు అవలంభించుకుని అధిక దిగుబడులను సాధించాలని రణస్థలం వ్యవసాయ సహాయ సంచాలకులు వడ్డాది శ్రీనివాస రావు అన్నారు. జి సిగడాం మండలం ఆనందపురం రైతు సేవా కేంద్రంలో జి సిగడాం ,పొందూరు మండలాలకు చెందిన వి. ఏ. ఏ,వి.హెచ్. ఏ లకు ప్రకృతి వ్యవసాయం పై మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత , ప్రతీ రైతు సేవా కేంద్రం లో ప్రకృతి వ్యవసాయం కార్యక్రమం ఎలా ప్రారంభించాలి ఏ విధంగా చేయాలి ప్రస్తుతం ఉపయోగిస్తున్న పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని రైతులతో మమేకమై విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు .రసాయన పురుగుల మందులు ఎరువులు వాడటం ద్వారా ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు .రైతులు పంట సాగులో సేంద్రీయ ఎరువులు , ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారు చేసిన కషాయలు వాడటం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో తీసుకువెళ్ళి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అన్నతటం ప్రతీ రైతు 365 రోజులు ఏ పంటల సరళి ఏ విధంగా ఉండాలని ఏ పంటలు వేసుకోవాలి అనే అంశంపై జిల్లా ట్రైనింగ్ టీమ్ సభ్యులు కృష్ణ




సంతోషి కుమారి శ్రీనివాస రావు వివరించారు.. ఈ కార్యక్రమంలో పొందూరు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు ,జి సిగడాం మండల వ్యవసాయ అధికారి బి బాబ్జీ ,ఎస్.వి.పి.ఎల్ గాయత్రి ,గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు ప్రకృతి వ్యవసాయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# సి. సి. ఆర్. టి. ప్రశంసా పత్రం అందుకున్న ఆంగ్ల ఉపాధ్యా యురాలు కన్నూరు కళ్యాణి

అభినందించిన ఎంఈఓ, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు.

**తాళ్లపూడి/సీతానగరం, జూలై 31, ప్రజాజ్యోతి న్యూస్** భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, హైదరాబాదు నందలి తమ ప్రాంతీయ శిక్షగా కేంద్రం నందు ఈ నెల 9 వ తేదీ నుండి 29 వరకూ దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాల నుంచీ వచ్చిన సుమారు 40 మంది ఉపాధ్యా యులకు సంగీతం, నాట్యం, నాటకం, చేతి వృత్తులు, హస్త కళలు మౌలికాంశాల నందు శిక్షణ ఇవ్వడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కూన వరం ప్రాథమిక పాఠశా లకు చెందిన ప్రధానోపాధ్యా యురాలు మరియు ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు కన్నూరు కళ్యాణి హాజరై "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేతి వృత్తి కళాకా రుల జీవన స్థితిగతులు" అనే అంశంపై ప్రాజెక్టు సమర్పించి ఢిల్లీ లోని ఆ శాఖాధిపతి రాహుల్ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ భారత దేశంలోని సాంస్కృతిక జీవన విధానం, అంతరించి పోతున్న తరుణం లో స్థానిక కళల్ని పునరుజ్జీవింప చేసే దిశగా స్థానిక కళల్ని ఉపాధ్యాయులకు ఆయా రంగాలకు సంబంధించిన కళల్లో శిక్షణ ఇస్తున్నామని, ఉపాధ్యాయులుగా, భావిభా రత పౌరులైన విదార్యాలకు వాటిని కాపాడుకోవాలనే ఆసక్తి రేకెత్తించేలా చేయవల్సిన బాధ్యత గురువులుపై ఉందని ఆయన తెలియజేశారు. ఈ శిక్షణలో అత్యంత ప్రతిభ చూపిన సీతానగరం మండలం కూనవరం మోడల్ ప్రైమరీ స్కూల్లో పి. ఎస్. హెచ్.ఎం. గా పనిచేయుచున్న స్కూల్ అసిస్టెంట్ ఆంగ్ల ఉపాధ్యాయిని



కన్నూరి కళ్యాణి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఎంఈఓ. స్వామి నాయక్, కూనవరం హై స్కూల్ జి.హెచ్.ఎం.వెంకన్న,ఉపాధ్యాయ బృందం మరియు ఎస్.ఎం.సి. సభ్యులు కళ్యాణి కి అభినందనలు తెలిపారు

# తక్షణమే ఖరీఫ్ రైతులకు ఎరువుల కొరత తీర్చాలి

- జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు అండగా సకాలంలో విత్తన పంపిణీతో అన్నదాతకు ఆసరాగా నిలిచారు....

**పాతపట్నం జూలై 31 ప్రజా జ్యోతి న్యూస్..** కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌కు తగిన ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేస్తున్న భూమికి తగ్గ ఎరువులు రైతులకు అందుబాటులో లేకపోవడంతో పంటల సాగుకు అవరోధాలు ఎదురవుతున్నాయని అన్నారు.ఈ చంద్రబాబు కూటమి ప్రభుత్వం పాలనలో ప్రధానంగా ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో ప్రైవేట్ వ్యాపారులకు లాభాలు చేకూర్చుతున్నారన్నారు. ప్రైవేట్ వ్యాపారుల వద్దకు వెళ్తున్న రైతులను నాణ్యత లేని వేపపిండి, రసాయన ఎరువులు, నానో యూరియా, డీఏపీ వంటివి తీసుకోవాలని బలవంతం చేస్తున్నారని రైతులు వాపోతున్నారన్నారు. ఇదే పరిస్థితి పలు గ్రామాల్లో కూడా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. ఈ క్రమంలో, రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు రైతుల పాలిట ఆపద్బాంధవులుగా నిలుస్తూ, సకాలంలో వారికి అవసరమైన సేవలను అందించాయి. ముఖ్యంగా విత్తనాల పంపిణీలో ఈ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తూ రైతుల నమ్మకాన్ని చూరగొన్నాయి.రైతులకు సాగుకు ముందు ఎదురయ్యే ప్రధాన సమస్యలలో నాణ్యమైన విత్తనాల కొరత ఒకటి. ఈ సమస్యను గుర్తించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా నాణ్యమైన విత్తనాలను, నిర్ణీత ధరలకు, సకాలంలో పంపిణీ చేసాయి. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పోవడమే కాకుండా, రైతులు మోసపోకుండా తమకు అవసరమైన విత్తనాలను పొందుతున్నారు."గతంలో రైతులు విత్తనాల కోసం ఎన్నో ఇబ్బందులు పడేవాళ్ళు, సరైన విత్తనాలు దొరకక, దొరికినా ఎక్కువ ధరలకు కొనాల్సి వచ్చేదన్నారు. రైతు భరోసా కేంద్రాలు కేవలం విత్తన పంపిణీకే పరిమితం కాకుండా, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లు, పంట సలహాలు, ఈ-క్రాపింగ్ నమోదు, పంట కొనుగోలు వంటి అనేక సేవలను ఒకే చోట అందిస్తూ సమగ్ర వ్యవసాయ సహాయ కేంద్రాలుగా పనిచేసేవని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి దార్శనిక పాలనకు, రైతుల సంక్షేమం పట్ల ఆయనకున్న అంకితభావానికి రైతు భరోసా కేంద్రాలు




నిదర్శనమన్నారు.' 'రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి, వారికి సక్రమంగా ఎరువులు పంపిణీ చేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలి. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, రైతుల దోపిడీని నివారించాలి," అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను విస్మరించినట్లయితే వైఎస్ఆర్సీపీ రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు.

## ఆటో ఢీ కొని వ్యక్తి మృతి

**పొందూరు , జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం జోగన్న పేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పొందూరు మండలం జోగన్న పేట గ్రామానికి చెందిన తొంపల సింహాచలం (వయస్సు 84) అనే వ్యక్తి బుధవారం రాత్రి 7:30 సమయంలో బయరుభూమికి వెళ్ళాడు. ఆ సమయంలో దేవర వలస వెళ్తున్న ఆటో చీకటిగా ఉండటంతో అతన్ని డీ కొట్టింది. దీంతో సింహాచలం అక్కడిక్కడే మృతి చెందారు. సింహాచలం తనయురాలు బుడుమూరు మీనా పొందూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఆమె పిర్యాదు మేరకు ఎస్. ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పొందూరు లో పనిచేసి గత వేసవిలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాద్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షునిగా ప్రధాన ఉపాద్యాయురాలు వాగ్దేవి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ఉపాద్యాయుల పాత్ర అత్యంత కీలకమై నదన్నారు కష్టపడి పనిచేసి ,స్నేహపూర్వకంగా ఉన్న ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడిని ప్రతీ ఒక్క విద్యార్థి జీవితాంతం గుర్తు పెట్టుకుంటారన్నారు. బదిలీపై వెళ్తున్న ఉపాద్యాయులు అందరూ పాఠశాల.అభ్యున్నతికి విద్యార్థుల ప్రగతికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ మెట్ట గోవింద రావు ఇంచార్జి ప్రధాన ఉపాద్యాయులు ఓలేటి పద్మావతి దేవి యు.టి.ఎఫ్ అధ్యక్షులు గోపాల రావు భోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

## చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న తాళ్లపూడి ప్రధాన రహదారి

**అధికారుల స్పందన కరువు శాశ్వత పరిష్కారం కోసం ప్రజలు ఎదురుచూపులు**



**తాళ్లపూడి ,జూలై31, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాళ్లపూ డి మెయిన్ రోడ్డు( ఆర్ అండ్ బి) కొద్దిపాటి వర్షానికే చెరువును తలపిస్తుంది. ప్రక్కిలంక కృష్ణారావు హాస్పిటల్ దగ్గర నుండి తాళ్లపూడి గడియారం సెంటర్ వరకు చుట్టు పక్కల షాపుల వాళ్ళు మట్టి, గ్రావెల్ తో మెరక చేయడం వలనఆ నీరు డ్రైనేజీల ద్వారా బయ టికి వెళ్లడానికి మార్గం లేక ఆ నీరు రోడ్డుపైనే ఉండటం చేత దారి కనపడక ద్విచక్ర వాహన దారులు అనేకమంది పడి పోయి గాయాల పాలవడం జరుగుతుంది ఈ విషయమై ఎన్నో సార్లు వార్తల్లోకి ఎక్కిన సంబంధిత అధికారులు పట్టిం చుకోక పోవడం గమనార్హం తాళ్లపూడి కి మార్కెట్ మరి యు వివిధపనులనిమిత్తం చుట్టుపక్కలగ్రామాలు,మండలాల నుంచి నిత్యం వేలాది మంది వస్తూఉంటారుఅలాంటి తాళ్లపూడి మెయిన్ రోడ్డు విష యంలో సంబంధిత అధికారు లు పట్టించు కోకపోవడం ఆశ్చ ర్యానికి గురిచేస్తుంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి రోడ్డు విష యంలో శాశ్వత పరిష్కారం చూపి వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ ముద్దిరేవుల రాజారెడ్డి మృతి

**పలువురు ప్రముఖులు**

**రాజారెడ్డి భౌతికయానికి నివాళులు**



**లక్కిరెడ్డిపల్లి, జూలై 31 (ప్రజా జ్యోతి)** మండలంలోని మద్దిరేవుల గ్రామం మాజీ సర్పంచ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ మద్దిరేవుల రాజారెడ్డి (75) అనారోగ్యంతో బెంగళూరు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.రాజారెడ్డి నిత్యం ప్రజల్లో మమేకం అయ్యి ప్రజా సేవకే అంకితం అయ్యి గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారన్నారు. అందరిని ఆప్యాయంగా పలకరించే రాజారెడ్డి మృతి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.శుక్రవారం ఉదయం 9 గంటలకు స్వగ్రామం అయిన మద్దిరేవుల రెడ్డివారిపల్లి లో రాజారెడ్డి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## దివ్యాంగులుకు వినికిడి యంత్రాల కోసం దరఖాస్తులు చేసుకోండి .

**లక్కిరెడ్డిపల్లి జులై 31 (ప్రజా జ్యోతి)** మండలంలోని దివ్యాంగులు వినికిడి యంత్రాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు దారిద్ర రేఖ దిగువన ఉన్నవారు వారి భౌతిక అవసరాలను బట్టి సహాయ ఉపకారములు భారత ప్రభుత్వ కృత్తిమ అవయవాల తయారీ సమస్త దివ్యాంగలను పరీక్ష నిర్వహించి అవసరమో వినికిడి యంత్రాలను అందజేస్తుందని ఆయన తెలిపారు. చేతి కర్రలు , వాకర్లు, మూడు కాళ్ల వాహనాలు చేతి కర్రలు, నాలుగు కాళ్ల చేతి కర్రలు, చందకరలు, వీల్ చైర్లు, తోపు బండ్లు , బ్యాటరీ సైకిల్ లు, మూడు చక్రాల సైకిల్లు, కృత్రిమ అవయవాలను అందిస్తారని అందుకోసము దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ నెల ఆగస్టు ఆరో తేదీన లక్కిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఢిల్లీ బృందం పరీక్షలు నిర్వహిస్తారని , వీరు ఎంపిక పట్ల వెంటనే వారంలోపు వినికిడి యంత్రాలను అందజేస్తారని వారు తెలియజేశారు. ప్రతి వికలాంగుడు వినికిడి యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆరో తేదీ అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి.

**మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి సత్యనారాయణ (బాబు)**



**కంచికచర్ల, జూలై 31 (ప్రజాజ్యోతి)** రైతు సంక్షేమమే ప్రభుత్వం కృషి చేస్తుందని, మరో సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు అన్నారు.రాష్ట్ర రైతాంగం కల సహకారం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 2వ తేదీన దాదాపు46.50 లక్షల మంది రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద మొదట విడత డబ్బులు ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన వెల్లడించారు. ఆగస్టు రెండో తేదీన మరో సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతుందని తెలిపారు.

# క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం..

క్రీడాకారులకు మంచి ఉపాధి అవకాశాలు..
క్రీడాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం లక్ష్యం..
తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..






**జూలై 31 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా గత మూడు రోజుల నుంచి రాష్ట్రస్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం బహుమతి ప్రధానోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. తద్వారా వారికి ఉన్నత స్థాయి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు క్రీడాభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. అందులో భాగంగా తుడా నిధులతో తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అభివృద్ధి చేస్తున్నమని తుడా ఛైర్మెన్ వెల్లడించారు. అనంతరం బ్యాడ్మింటన్ సింగల్, డబుల్,మిక్స్ విన్నర్స్ రన్నర్స్ కి బహుమతి ప్రధానం చేసి వారిని అభినందించారు. చివరగా ముఖ్య అతిథులను చిత్తూరు జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాట్మెంటన్ ఇంటర్నేషనల్ ప్లేయర్ కిడంబి నందగోపాల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం, దంపురి భాస్కర్ యాదవ్ క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లోని విద్యార్థులు పడుతున్న బాధలను తీర్చాలి:

వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ పాత కొత్త చెరువు హాస్టల్ బిల్డింగు మరమ్మతులు చేయించాలి
గుత్తి ఎస్టి బాలికల హాస్టల్ కు మరమ్మత్తులు చేయించి మరియు అక్కడ పనిచేసే వర్కర్ సంఖ్య పెంచాలి
గుత్తి ఎస్టి హాస్టల్లో 200 మంది విద్యార్థులు ఉంటే అక్కడ ఒక వర్కర్ మాత్రమే ఉంది. వెంటనే వర్కర్స్ సంఖ్య పెంచాలి
హాస్టల్ విద్యార్థులకు మిస్ అండ్ కాస్మోటిక్ చార్జీలు పెంచాల విద్యార్థులకు దుప్పట్లు మరియు ట్రాంకు పెట్టెలు అందించాలి.
విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు బ్యాగులు ఇవ్వాలి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

**గుంతకల్లు జులై 31 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామి రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 28, 29, 30,31వ తేదీలలో గుంతకల్లు నియోజకవర్గంలో ఉన్నటు వంటి ఎనిమిది సాంఘిక సంక్షేమ హాస్టలను వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ సందర్శించడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ హాస్టల్ 3 ఎస్సీ హాస్టల్లు 3 ఎస్టి హాస్టల్లు 2 ఈ ఎనిమిది హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులను అడిగి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా నియోజకవర్గానికి సంబంధించి పాత కొత్త చెరువు బీసీ భవనం హాస్టల్ బిల్డింగ్ శిథిలా వ్యవస్థకు చేరింది. అదేవిధంగా గుత్తి ఎస్టీ బాలికల హాస్టల్ కు సంబంధిం చి రూములలో పెచ్చులూడి పడటం అక్కడికి మేము వెళ్ళినప్పుడు గమనించిన సందర్భం. అదేవిధంగా గుత్తి ఎస్టి బాలికల హాస్టల్ లోనే దాదాపుగా 200 మంది విద్యార్థులు చదువుతా ఉంటే ఆ 200 మందికి ఒకరే వర్కర్ ఉండడం చాలా బాధాకరం. అదేవిధంగా విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు దుప్పట్లు మరియు ట్రంకు పెట్టెలు మరియు పాఠ్యపుస్తకాలు మరియు బ్యాగులు పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడం ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పైన చూపుతున్న నిరంకుశ తత్వాన్ని మేము గమనించాం. అదేవిధంగా గుంతకల్లు నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉన్నటువంటి సమస్యలను మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి హాస్టల్లో సమస్యలు పరిష్కరిం చాలని ఆగస్టు ఒకటవ తారీఖున కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం ది.ఇప్పటికైనా నియోజకవర్గం లో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతిని ధులు గాని విద్యార్థులు పడుతున్నటువంటి సమస్యలను తీర్చాలని వంశీ యాదవ్ డిమాండ్ చేశారు.




# ఎస్.కే.పి కళాశాలలో ఘనంగా మున్ ప్రేమ్ చంద్ జయంతి

**గుంతకల్లు జులై 31 (ప్రజా జ్యోతి):**స్థానిక ఎస్. కే. పి. ప్రభుత్వ డిగ్రీ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలోని హిందీ శాఖ ఆధ్వర్యంలో మున్షి ప్రేమ్ చంద్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య పాల్గొని మాట్లాడు తూ మున్షి ప్రేమ్ చంద్ గొప్ప కవి, రచయిత. ఆయన హిందీ మరియు ఉర్దూ భాషలలో రచనలు చేశారు.ఈయన రాసిన రెండు నవలలు సినిమాలుగా కూడా వెలువ డ్డాయని చెప్పారు.కవులను గుర్తు చేసుకోవడం వారి రచనలను సమాజంలోకి తీసుకెళ్లడం భాషావేత్తల ప్రధాన కర్తవ్యం తెలిపారు. హిందీ సాహిత్యంలో ప్రేమ్ చంద్ నవలలు, కథలు, మరియు వ్యాసాలు రాసి ప్రసిద్ధి చెందారు. మున్షి ప్రేమ్ చంద్ నవలల మీద నేటికి కూడా విశ్వవిద్యాలయ స్థాయి లో పరిశోధనలు జరుగుతు న్నాయి అని విద్యార్థులకు సూచించారు.హిందీ ఉప న్యాసకులు డాక్టర్.గట్టి రామకృష్ణ మాట్లాడుతూ హిందీ సాహిత్యంలో ప్రేమ్ చంద్ ఒక మైలురాయి. ఆయన తన విద్యాభ్యాసాన్నం తా పారసీ భాషలో అభ్యాసం చేసినప్పటికీ తన రచన సాహిత్యాన్ని మాత్రం స్వాతం త్రోద్యమ సమయంలో ఉర్దూ భాషలోనూ,హిందీ భాషలోనూ అనేక రచనలు చేసి సామాజిక చైతన్యాన్ని నింపారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.రవిశంకర్ శర్మ,ఉర్దూ అధ్యాపకులు జప్రుల్లా,హిస్టరీ అధ్యాపకులు కే. గోపి నాయక్,ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కాలువ ద్వారా నీటిని వదిలి రైతులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం:

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు జూలై 31 (ప్రజా జ్యోతి):** హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని వదిలి రైతులు పంటలు బాగా పండించుకోవా లని రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ అన్నారు. మల్యాల నుండి కర్నూలు, అనంతపురం,చిత్తూరు జిల్లా లోని కుప్పం వరకు హంద్రీ నీవా కాలువకు నీళ్లు వదలడం జరిగింది.ఈ సందర్భంగా గురువారం కర్నూలు జిల్లాలోని పత్తికొండ నియోజకవర్గం యడవల్లి గ్రామం లో హంద్రీనీవా తూమును పత్తికొండ శ్యామ్ కుమార్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నీరును వదలడం అనంతరం వారు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గ గ్రామాలకు శంకరబండ , ములకలపెంట, వైటీ చెరువు, అలాగే గుత్తి చెరువుకు నీరు చేరుకుంటాయని అన్నారు. అలాగే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు మండలంలోని జి కొట్టాల దగ్గర ఆలూరు కాలువ తూము గేట్లు ను తెరిచి నీరును విడుదల చేయడం జరిగింది. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతన్నలకు పంటలు పండించుకోవడానికి హంద్రీనీ వా కాలువ నుండి 36 టీఎంసీ లను విడుదల చేయడం జరిగిందని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమను సస్యములు చేసేందుకు హంద్రీనీవా కాలువ



పనులు మూడు నెలల్లోపు వేగవంతంగా పనులు చేసి వాటి ద్వారా నీటిని రైతులకు అందించడం చాలా సంతోషం గా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,ఆలూరు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ,గుంతకల్లు టిడిపి పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, పట్టణ ఉపాధ్యక్షుడు ఫజుల్లా, నాయకులు పెంచలపాడు వెంకటేష్,టిడిపి నాయకులు, ఆలూరు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఓ అరుదైన అనుభూతి




**జూలై 31 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్లో ఈ రోజు సాయంత్రం విశ్వవిద్యాలయంలో పనిచేసి పదవీ విరమణ చేసిన 67 మంది బోధనేతర ఉద్యోగులకు సన్మానం జరిగింది. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు సంయుక్తంగా ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో అభివృద్ధి బోధనేతర సిబ్బంది నిరంతర కృషిపై ఆధారపడి వుంటుందని, యస్వీ యూనివర్సిటీలో బోధనేతర సిబ్బంది ఎంతో నైపుణ్యం కలిగిన వున్నారని, విశ్వవిద్యాలయంలో ప్రతి సెక్షన్లో మార్గదర్శకాలు బోధినేతర సిబ్బంది చొరవతో సిద్ధమవుతాయని అన్నారు. విశ్వవిద్యాలయానికి బోధన బోధనేతర సిబ్బంది రెండు కళ్ల వంటివారని అన్నారు. అనేక రకాల కారణాలతో 2022 నుండి పదవీవిరమణ పొందిన వారికి సన్మానం జరగలేదని ఈ రోజు గతంలో నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు గౌరవంగా సత్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్, సుబ్రమణ్యం డిప్యూటీ రిజిస్ట్రార్ చంద్రయ్య, సునీత విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.ం

## కంచికచర్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్ బోనగిరి రాజుకు స్టేషన్ సిబ్బంది వీడ్కోలు




**కంచికచర్ల, జూలై 31 (ప్రజాజ్యోతి)** సాధారణ బదిలీలో భాగంగా విజయవాడ సిసిఎస్ కు బదిలీ అయిన ఎస్సై బోనగిరి రాజుని కంచికచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ నేర నియంత్రణలో తనదైన శైలిలో విధులు నిర్వహించి కంచికచర్ల మండల పరిధిలో పోలీస్ ముద్ర వేసిన ఎస్సై "బోనగిరి రాజు" ఉన్నత స్థాయికి ఎదగాలని పోలీస్ సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కందిచర్ల పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




**కంచికచర్ల, జూలై 31 (ప్రజాజ్యోతి)** పంచాయతీ కార్మికురాలపై దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని కంచికచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు.మైలవరంలో గ్రామపంచాయతీ కార్మికురాలు భవాని పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలనీ కోరుతూ కంచికచర్ల మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ (అండ్) యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. రేపటిలోగా ఆ వ్యక్తిని అరెస్టు చేయకుంటే పారిశుధ్య పనులు నిలిపివేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

తాసిల్దార్ రమాదేవి




**గుంతకల్లు జూలై 31 (ప్రజా జ్యోతి):**పౌర హక్కుల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ రమాదేవి, విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ అన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గురువారం గుంతకల్లు మండలంలోని నక్కన దొడ్డి గ్రామం నందు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. సందర్భంగా తాసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలుంటాయన్నారు.భంగం కలిగించిన వారు ఎవరైనా సరే శిక్షార్హులవుతారన్నారు తాసిల్దార్ రమాదేవి తెలిపారు. డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కులవివక్ష, అంటరానితనం,వృద్ధులు, మైనార్టీ,దళిత వెనుకబడిన, సమాన ఉపాధి హామీ తదితర హక్కుల గురించి వివరిస్తూ, కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండాలని సూచించారు.రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి రాజ్యాంగం హక్కులు కల్పించిందన్నారు. వీటిని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ పవన్, వీఆర్ఏ హరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వమాత సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గోశాల ఏర్పాటు పై అవగాహనా సదస్సు

**కలసపాడు ప్రజా జ్యోతి (జూలై 31)** కలసపాడు మండలం ఈ. తంబళ్లపల్లె పంచాయతీ తంబళ్లపల్లె గ్రామంలో విశ్వమాత గో సంరక్షణ సమస్థ కమిటీ చైర్మన్ డాక్టర్ గో సేవ లక్ష్మి మాట్లాడుతూ గోవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత కనుక క్షీణించిపోతున్న గోసంతతిని మనమందరం గోసంతతిని అభివృద్ధి చేసుకోవాలని గో ఆధారిత వ్యవసాయాన్ని రైతులందరూ ప్రారంభించాలని అప్పుడే గోసంతతిని అభివృద్ధి చేసుకోగలుగుతామని భావితరాల కోసం మంచి ఆరోగ్యాన్ని ఐశ్వర్యాన్ని అమృత ఆహారాన్ని అందించగలుగుతాము రైతులకు అన్ని విధాల అనుకూలంగా ఉండే విధంగా విశ్వమాత సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గోశాల ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ గోశాలలో రైతులందరూ భాగస్వామ్యం కావాలని రైతులకు వివరించారు అలాగే గో ఆధారిత వ్యవసాయం చేసే రైతులకు చిరు సన్మానం చేయడం జరిగింది గోశాల నిర్వహణలో మహిళామూర్తులకు ప్రాధాన్యత మరియు ఉపాధి కల్పించే విధంగా సొసైటీ ఆధ్వర్యంలో గోశాల నిర్మించడం జరుగుతుంది గోశాల నిర్మాణాన్ని మండలంలో అన్ని గ్రామాలకు రైతులకు తెలిసే విధంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకుంటూ సొసైటీ ద్వారా ముందుకెళ్తున్నాము ఈ కార్యక్రమానికి వచ్చిన మహిళా మృతులకు రైతులకు మా హృదయపూర్వక అభినందనలు తెలుపుకుంటున్నామని ఇలాంటి మంచి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని మా సొసైటీ ఆధ్వర్యంలో ముందుకెళ్తున్నాము కార్యక్రమానికి హాజరైన వారు ముఖ్య అతిథిలు ఏఈఓ ధనలక్ష్మి విఏఏ శ్రీనివాసులు సొసైటీ కమిటీ సభ్యులు చేగిరెడ్డి రామకృష్ణరెడ్డి, ఖాతా లక్ష్మి దేవి తవ్వ వీరమ్మ కమ్మి శెట్టి రమేష్,ఉమ్మడి శెట్టి సుభాష్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

ఏపీయూడబ్ల్యూజే ఈసీ మెంబర్ నర్సింగరావు.

**పాతపట్నం జూలై 31, ప్రజా జ్యోతి న్యూస్** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై, సంక్షేమంపై రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సింగరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ తాను జర్నలిజంలో చేరి 25 సంవత్సరాలు అవుతున్నాయని అప్పటినుంచి తాను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యునిగా పనిచేస్తూ ఆ సంఘ బలోపేతానికి కృషి చేశానని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో జర్నలిస్టు సంఘాలు ఉన్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరము పోరాటం చేసేది ఒక్క ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సభ్యునిగా ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ప్రస్తుతము జర్నలిస్టులు ఇళ్ల సమస్యలు అక్రిడేషన్ సమస్యలు గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, ఇటీవల జరిగిన ఒంగోలు మహాసభలు ఈ సమస్యలపై తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని తెలిపారు. తనకు కార్యవర్గ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు కు, ఐజేయు కార్యవర్గ సభ్యులు సోమసుందర్ మరియు నల్లి ధర్మారావు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జగదీష్ రమేష్ లకు అలాగే జిల్లాలో ఉన్న ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు తన టెక్కలి పాత్రికేయ మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా కామ్రేడ్ ఆర్ ఎస్ దాట్ల 46వ వర్ధంతి వేడుక.

**పోడూరు/ పెనుమంట్ర, జులై 31,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అమరజీవి కామ్రేడ్ ఎస్ ఆర్ దాట్ల కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమ నిర్మాత సిపిఎం నాయకులు అత్తిలి నియోజవర్గం మాజీ శాసనసభ్యులు ఎస్ ఆర్ దాట్ల 46 వ వర్ధంతి ప్రదర్శన సభ జులై 31 గురువారం పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువు నుండి పెనుమంట్ర వరకు మోటార్ సైకిల్ ర్యాలీ జరిగింది.అనంతరం ఎస్ ఆర్ దాట్ల స్థూపం వద్ద జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ కామ్రేడ్ దాట్ల సంపన్న వర్గ కుటుంబంలో పుట్టినప్పటికీ తన యావత్ జీవితాన్ని అణగారిన పీడిత ప్రజలైన కల్లుగీత కార్మికులను రాష్ట్రవ్యాప్తంగా సంఘటితం చేయటంలో గీత కార్మికులకు సమస్యలపై అలుపెరగని పోరాటం చేయటంలో ఆయనకు ఆయనే సాటిని సీతారాం అన్నారు.దాట్ల అత్తిలి శాసనసభ్యుడిగా విలువలు తగ్గిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో 1965 సంవత్సరం ఆనాడు ఎంతో విలువలతో నిజాయితీగా తన తుది శ్వాస వరకు మచ్చలేని నాయకుడిగా జీవించిన దాట్ల నేటి యువతకు దాట్ల జీవిత చరిత్ర ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు. దాట్ల పోరాట స్ఫూర్తితో సిపిఎం పార్టీ ప్రజల పక్షాన ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. సభకు మండల కార్యదర్శి కె ప్రసాదు అధ్యక్షత వహించగా స్థూపం వద్ద ఉన్న పార్టీ పతాకాన్ని సీతారామ్ ఆవిష్కరించారు. దాట్ల చిత్రపటానికి సీతారాం దండ వేసి నివాళి అర్పించారు .దాట్ల కుమార్తె సుందరి,అల్లుడు రాఘవ రాజు, గీతా కార్మిక సంఘం నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, కామన



మునిస్వామి,ఆకుల హరే రామ్ ,మహిళా నాయకులు అజయ్ కుమారి,కే పద్మజ, నేతల చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అమలులో ఏపీ అగ్రగామిగా నిలుస్తుంది





సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సౌమ్య

**చందర్లపాడు, జూలై 31 (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్‌లో సుపరిపాలన మరియు పెట్టుబడుల ఆకర్షణకు సంబంధించిన కీలక అడుగులు వేగవంతం అవుతున్నాయి. ఈ క్రమంలో, చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో గురువారం జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, గ్రామ సర్పంచ్ మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, వాటి ప్రయోజనాలను తెలియజేసే కరపత్రాలన ఎమ్మెల్యే సౌమ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా, ప్రభుత్వం ప్రజలకు చేరువై, వారి అవసరాలను తీర్చే దిశగా చేస్తున్న కృషిని హైలైట్ చేశారు. గ్రామస్థాయిలో ప్రజలతో నేరుగా సంభాషించి, వారి సమస్యలను అర్థం చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తుంది అన్నారు.మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్ చంద్రబాబు జులై 26 నుంచి 31 వరకు సింగపూర్‌లో ఆరు రోజుల పర్యటన చేపట్టారు. ఈ పర్యటన రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించారని ఆమె తెలిపారు.ఈ పర్యటన ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మార్చడంలో కీలకమైన ముందడుగుగా నిలిచింది. రాష్ట్రంలో స్థానికంగా సంక్షేమ పథకాల అమలు, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడుల ఆకర్షణ ద్వారా, ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తెదేపా బీజేపీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సువ్వారి జన్మదిన వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు ,కార్యకర్తలు

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ జన్మదిన వేడుకలను ఆమదాలవలస కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కార్యకర్తలు అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం అభిమానులు ,కార్యకర్తలు సువ్వారికి పుష్ప గుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాటలు ఆడుతూ శుభాకాంక్షలు తెలిపిన అందరు అభిమానులు, కార్యకర్తలు కు ధన్యవాదములు తెలియచేసారు.మీ ఈ అభిమానం, ప్రేమ, ఆప్యాయత ఎల్లపుడు ఇలాగే ఉండాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ ప్రతినిధి సువ్వారి సత్యనారాయణ (డిల్లీ



),పేడాడ వైకుంఠరావు అన్నెపు సూరిబాబు, సువ్వారి అనిల్,బొడ్డేపల్లి గోవిందరావు రాపాక మాజీ ఎంపీటీసీ పోతురాజు సూర్యారావు చింతాడ శివ,దల్లిపేట సర్పంచ్ కంబాబు సూర్యరావు పైడి విజయరమణ, మోహన్ చౌదరి



,గురుగుబెల్లి రాజశేఖర్ బగాది నేతాజీ,మోహన్, సత్యనారాయణ ,ధనుంజయ్, వాసు, యర్రయ్య దల్లిపాపినాయుడు, రమణ, ఎన్ తవిటిరెడ్డి విష్ణు, సూర కిరణ్ ఇల్లాకుల శ్రీను, రాజు,మరియు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జూలకల్లు గ్రామ వైసిపి సీనియర్ నాయకుడు సత్య రెడ్డి మరణం




మాజీ వైసీపీ శాసనసభ్యుడు మనీ గాంధీ కుటుంబాన్ని పరామర్శించాడు

**(ప్రజా జ్యోతి న్యూస్) జూలై 31 కర్నూలు జిల్లా** గూడూరు మండలం జులకల్లు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సత్య రెడ్డి గారు మరణించాడు అన్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ శాసనసభ్యుడు మణి గాంధీ గారు జులకల్ గ్రామానికి చేరుకొని సత్యారెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు వాళ్ళ కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేశారు మణి గాంధీ తో పాటు గూడూర్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు జిల్లా అధికార ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్ వెంకటేశ్వర్లు పట్టణ కన్వీనర్ ఆబెల్ కౌన్సిలర్లు కిషోర్ విజయుడు బజారి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన ఎస్సైగా విశ్వనాధ్ బాధ్యతల స్వీకరణ

**కంచికచర్ల, జులై 31 (ప్రజాజ్యోతి)** కంచికచర్ల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా పి.విశ్వనాథ్ బాధ్యతలు చేపట్టారు. ఉయ్యూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న విశ్వనాథ్ కంచికచర్ల ఎస్సై గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారి స్తామన్నారు .పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కు స్వాగతం పలికి శు భాకాంక్షలు తెలిపారు.ఇక్కడ పనిచేసిన ఎస్సై భువనగిరి రాజు విజయవాడ సీసీఎస్ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లారు



## విశ్వమాత సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గోశాల ఏర్పాటు పై అవగాహనా సదస్సు



కలసపాడు మండలం ఈ. తంబళ్లపల్లె పంచాయతీ తంబళ్లపల్లె గ్రామంలో విశ్వమాత గో సంరక్షణ సమస్థ కమిటీ చైర్మన్ డాక్టర్ గో సేవ లక్ష్మి మాట్లాడుతూ గోవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత కనుక క్షీణించిపోతున్న గోసంతతిని మనమందరం గోసంతతిని అభివృద్ధి చేసుకోవాలని గో ఆధారిత వ్యవసాయాన్ని రైతులందరూ ప్రారంభించాలని అప్పుడే గోసంతతిని అభివృద్ధి చేసుకోగలుగుతామని భావితరాల కోసం మంచి ఆరోగ్యాన్ని ఐశ్వర్యాన్ని అమృత ఆహారాన్ని అందించగలుగుతాము రైతులకు అన్ని విధాల అనుకూలంగా ఉండే విధంగా విశ్వమాత సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గోశాల ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ గోశాలలో రైతులందరూ భాగస్వామ్యం కావాలని రైతులకు వివరించారు అలాగే గో ఆధారిత వ్యవసాయం చేసే రైతులకు చిరు సన్మానం చేయడం జరిగింది గోశాల నిర్వహణలో మహిళామూర్తులకు ప్రాధాన్యత మరియు ఉపాధి కల్పించే విధంగా సొసైటీ ఆధ్వర్యంలో గోశాల నిర్మించడం జరుగుతుంది గోశాల నిర్మాణాన్ని మండలంలో అన్ని గ్రామాలకు రైతులకు తెలిసే విధంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకుంటూ సొసైటీ ద్వారా ముందుకెళ్తున్నాము ఈ కార్యక్రమానికి వచ్చిన మహిళా మృతులకు

## స్టాక్ పాయింట్లను తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్లు

**గుంతకల్లు జులై 31 (ప్రజా జ్యోతి):** మండల లో నీ స్టాక్ పాయింట్లును స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె. మల్లికార్జునుడు,ఆర్. రామ్మోహన్ గురువారం ఆకస్మికంగా కదిపించడం జరిగింది. పట్టణం లో మార్కెట్ యార్డులోఉన్న బియ్యం స్టాక్ పాయింటను అలాగే బళ్లారి రోడ్ లో ఉన్న స్టాక్ పాయింట్ ను తనిఖీ చేశారు.వాటి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయడమై నది ఈ తనిఖీ లలో తహసీల్దార్ రమాదేవి, సి ఎస్ డి టి సుబ్బలక్ష్మి, మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## అంజన్న సన్నిధిలో విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ ఎస్పీ చౌడేశ్వరి

**గుంతకల్లు జులై 31 (ప్రజాజ్యోతి):** కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం ని దర్శించుకున్న కర్నూలు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ చౌడేశ్వరి ని ఆలయ అధికారులు వేద పండితులు అర్చకులు స్వాగతం పలికారు, అనంతరం శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి బాలికల వసతి గృహంలో సీట్ల పెంపు,

వసతుల కల్పనకై

పత్తికొండ.ఎమ్మెల్యే కే.ఈ. శ్యాంబాబు ని కలిసిన వసతి గృహ అధికారిణి గిరిజా దేవి

**(ప్రజా జ్యోతి న్యూస్) జులై 31** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి లోని బీ.సి. బాలికల వసతి గృహం కర్నూలు జిల్లాలోనే ఉత్తమ వసతి గృహంగా పేరు తెచ్చుకున్న విషయం తెలిసిందే, అంత మంచి పేరు రావడంతో వసతి గృహంలో రైతులు, రైతు కూలీల పిల్లలు జిల్లా నలుమూలల నుండి వచ్చి వసతి గృహంలో చేరి విద్యను అభ్యసించడానికి అత్యంత ఆసక్తి చూపుతున్నారు. అందువలన వసతి గృహంలో దాదాపుగా 750 మంది దాకా విద్యార్థినిలు ఉండడంతో వారికి గదులు కొరతా మరియు మంచినీటి కొరత ,అనేక ఇబ్బందులు వస్తున్నాయి. ఎంతోమంది ఇంకా ఈ హాస్టల్ లో చేరడానికి ఆసక్తి చూపుతుండంతో సీట్ల కొరత కూడా ఏర్పడింది. ఈ విషయాలన్నీ పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు ను నేడు వసతి గృహాధికారిణి గిరిజా దేవి పత్తికొండ లో ఆయన నివాసంలో కలిసి వసతి గృహ సమస్యలన్నిటిని ఆయనకు కులంకషంగా వివరించారు. ఈ సందర్భంగా కె.ఈ. శ్యాంబాబు ఈ సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వెల్దుర్తి లోని పలు ప్రజాసంఘాలు కూడా వసతి గృహ సమస్యలను పరిష్కరించి మరిన్ని సీట్లను పెంచాలని ఎమ్మెల్యే కె శ్యామ్ బాబును అభ్యర్థిస్తున్నారు.



## గిరిజన గ్రామాలకు మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి.

నాయకులు విజ్ఞప్తి

**అనంతగిరి మండలం జూలై 31. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్. శంకర్.** మండలంలో పెద్ద బిడ్డ. లంగుపర్తి. గుమ్మ. వాలసి. పైనంపాడు గ్రామ పంచాయతీల పరిధి గిరిజన గ్రామాలలో పూర్తిస్థాయి మంచినీటి సౌకర్యం లేకపోవడం వలన ఆయా గ్రామాల గిరిజనులు మంచి నీరు కోసం త్రివరఇబ్బందులు పడుతున్నారని అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బారావు. బాబీ. చిట్టిబాబు.గంగన్న. రవీంద్ర తదితరులు గురువారం నాడు అనంతగిరిలో విలేకరులు కలిసి తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్పందించి గిరిజన గ్రామాలకు పూర్తిస్థాయి మంచినీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



# నెల్లూరులో పర్యటించిన మాజీ ముఖ్యమంత్రి,



నెల్లూరు జిల్లా నెల్లూరు నగరం. వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి. అక్కడ జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో పాటు, నగరంలోనే ఉన్న మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని పరామర్శించారు. నా పర్యటనపై ఎందుకిన్ని విధాలుగా ఆంక్షలు,నా పార్టీ వారిని నేను కలవడం తప్పా? నేరమా? వేల సంఖ్యలో పోలీసులు, ఎక్కడిక్కడ బారికేడ్లు

నడిచి రాకుండా అడ్డంకులు, రోడ్లు తవ్వేశారు ఇంత అధ్వాన్న పరిస్థితి ఎక్కడా ఉండబోదు ఒక్క చంద్రబాబునాయుడి ప్రభుత్వంలో తప్ప అసలు నన్ను చూసి ఎందుకింత భయపడుతున్నారు?

ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించిన వైయస్ జగన్ చంద్రబాబు ప్రభుత్వం మీద తీవ్ర ప్రజావ్యతిరేకత తన పాలన చూసి తానే భయపడుతున్నాడు అందుకే ఎవరూ ప్రశ్నించకూడదని అనుకుంటున్నాడు, ఆ దిశలోనే ప్రశ్నించే గొంతులు నొక్కుతున్నారు, ఈ చర్యలన్నీ ఆ విషయాలనే స్పష్టంగా చూపుతున్నాయి. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటుతున్నారు అవే రేపు వృక్షాలవుతాయి. అప్పుడు ఇదే కొనసాగుతుంది ఇది ఒక తప్పుడు సంప్రదాయం దీన్ని చంద్రబాబునాయుడు ఇప్పటికైనా గుర్తించాలి వైయస్ జగన్ స్పష్టీకరణ. వైయస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం అందుకే నాయకులపై అక్రమ కేసులు. అరెస్టులు ఎల్లకాలం మీ ప్రభుత్వమే ఉండదు. ఉండబోదు. రాష్ట్రంలో ఇప్పుడు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని యథేచ్ఛగా అమలు చేస్తున్నారని, దాని వల్ల ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్ నా పార్టీ వారిని కలవడం తప్పా? రెడ్ బుక్ రాజ్యాంగంతో ఈరోజు రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజా వ్యతిరేకతతో భయపడుతున్న చంద్రబాబు నిజంగా ఒక ప్రతిపక్ష నాయకుడిని చూసి ఇంతగా భయపడుతున్నందుకు చంద్రబాబు ఒక బావి చూసి దూకాలి. నిజంగా ఒక ప్రతిపక్ష నాయకుడిని చూసి, ఇంతగా భయపడి, ఆయన వస్తుంటే అభిమానులను ఆపడం కోసం, ప్రజలను ఆపడం కోసం రోడ్లను తవ్విన చరిత్ర ఒక్క చంద్రబాబునాయుడికి దక్కుతుంది. ఈరోజు 2 వేలకు పైగా పోలీసులు. లెక్కలేనంత మంది డీఎస్పీలు. డీఐజీ కూడా ఇక్కడే తిష్ట వేశాడట. వారంతా నా సెక్యూరిటీ కోసం కాదు. నా అభిమానులను ఆపడం కోసం వారంతా పని చేస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం మీద ఎంతో ప్రజా వ్యతిరేకత ఉంది. అందుకే చంద్రబాబు తన పాలన చూసి తానే భయపడుతున్నాడు అని చెప్పడానికి ఇంతకన్నా వేరే చెప్పాల్సిన నిదర్శనాలు అవసరం లేదు. ఎవరైనా బ్రహ్మాండమైన పాలన అందించి, ప్రజల మన్ననలు పొంది, దాని ద్వారా వచ్చే ఆశీస్సులు చూడాలి. కానీ, ఇక్కడ పాలన మొదలైనప్పటి నుంచి అన్నీ అబద్ధాలే. సూపర్ సిక్స్‌లు, సూపర్ సెవెన్లు అంటూ ప్రజలను వెన్నుపోటు పొడిచారు. పాలనంతా అబద్దాలు మోసాలు.

**గొంతు నొక్కేందుకే రెడ్‌బుక్:**

వ్యవస్థలన్నీ నీరుగారిపోయాయి. స్కూళ్లు నాశనం అయిపోయాయి. విద్యాదీవెన, వసతి దీవెన లేదు. ఆరు క్వార్టర్లు విద్యాదీవెన పెండింగ్. ఫీజులు అందడం లేదు. దాంతో పిల్లలు చదువులు మానేస్తున్నారు. నాడునేడు ఆగిపోయింది. గోరుముద్ద అన్నది రోజుకొక మెనూతో పిల్లలకు మంచి పౌష్టికాహారం ఆనాడు ఇవ్వగా, ఈరోజు స్కూళ్లలో తిండి తినడానికి పిల్లలు భయపడుతున్నారు. ఇంగ్లిష్ మీడియమ్ ఆగిపోయింది. టోఫెల్ క్లాసులు ఎత్తేశారు. ఆరోగ్యశ్రీ సేవలు నిల్చిపోయాయి. నెలకు రూ.300 కోట్లు కావాలి. దాదాపు రూ.4200 కోట్లు బకాయి పెట్టాడు. ఆరోగ్య ఆసరా లేనే లేదు. ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రులు వైద్య సేవలు అందించడం లేదు. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. ఉచిత పంటల బీమా లేదు. రైతులకు పెట్టుబడి సాయం లేదు. వారికి రైతు భరోసా అందడం లేదు. దాన్ని చంద్రబాబు ఖూనీ చేశారు. చంద్రబాబు పాలనలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అన్నట్లుగా వ్యవసాయం మారింది. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దిగజారిపోయింది. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోంది. సూపర్ సిక్స్‌లు, సూపర్ సెవెన్లు మోసాలయ్యాయి. జగన్ పథకాలన్నీ రద్దయి పేదల బతుకులు అల్లాడుతున్నాయి. దీంతో ప్రజలకు చంద్రబాబు సమాధానం చెప్పుకోలేక, వారు ప్రశ్నిస్తే ఆ గొంతును నొక్కడానికి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నమే ఈ రెడ్‌బుక్ రాజ్యాంగం.

**అందుకు ఈ రెండు ఉదంతాలు ఉదాహరణ:**

చంద్రబాబు ఎంతగా దిగజారిపోయాడు అని చెప్పడానికి నెల్లూరులో జరిగిన రెండు ఉదంతాలు చెబుతాను. నా పక్కన ప్రసన్న అన్న (నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి) ఉన్నాడు. ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యే. అలాంటి ప్రసన్న అన్నను. గతంలో ఎప్పుడూ అలా జరగలేదు. రాష్ట్రంలో ఎవరైనా ప్రెస్ స్టేట్‌మెంట్లు ఇస్తారు. అటు, ఇటు రెండువైపులా ఇస్తారు. ఎవరైనా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తే, ఇటు వైపు ఉన్న వారు విమర్శిస్తారు. ప్రజాస్వామ్యంలో అది ఎప్పుడూ చూస్తాం. కానీ, గతంలో ఏనాడూ జరగని విధంగా, మనుషులను చంపడానికి ఏకంగా 80 మందిని ఇంటి మీదకు పంపించారు. వారు తాగి ఉండి రాడ్లతోనూ, కర్రలతోనూ దాడి చేశారు. కారును తిప్పి పడేశారు. ఇంట్లో మొత్తం ధ్వంసం చేశారు. ఇంటిని మొత్తం నాశనం చేశారు. ఇంట్లో ప్రసన్న అమ్మ 83 ఏళ్ల ఆమె ఉంది. ఆమె మహిళ కాదా? ఆవిడను బెదిరించారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో ఉండి ఉంటే, ఆయన్ను చంపేసి ఉండేవారు. ఇలాంటి దిగజారిపోయిన రాజకీయాలు గతంలో ఎప్పుడూ చూడలేదు.

**ఆ పని మేము కూడా చేస్తే..:**

నేను అడగుతున్నాను. మీ మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లకు ఈ మాదిరిగానే మా వాళ్లను కూడా పంపించి దాడి చేయించే కార్యక్రమం మొదలుపెడితే రేపు పొద్దున రాజ్యాంగం బతుకుతుందా? రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉంటుందా?. చంద్రబాబు నీవు చేస్తున్న పనులకు, నీవు వేస్తున్న బీజాలకు సిగ్గుతో తల దించుకోవాలి. ప్రజాస్వామ్యానికి విలువ ఇవ్వాలి. ప్రజాస్వామ్యంలో ఇటువైపు, అటువైపు స్టేట్‌మెంట్లు ఇచ్చుకోవచ్చు. అవి నచ్చకపోతే, ఇళ్లకు మనుషులను పంపించి చంపేసే కార్యక్రమం చేయడం అత్యంత హేయం అని చంద్రబాబుకు చెబుతున్నా.

**మరో ఉదాహరణ. చిత్ర విచిత్రమైన కేసులు:**

నా పక్కనే ఉన్న గోవర్ధన్ అన్న కూతురు. ఏం తప్పు చేశాడని గోవర్ధన్ అన్నను జైల్లో పెట్టారు. ఆయనపై ఏకంగా 14 కేసులు పెట్టారు. ఒక కేసు అయిపోగానే మరోకేసు పెడుతున్నారు. ఆయనను 64 రోజులుగా జైల్లో ఉంచారు. ఆయన మీద ఎంత అన్యాయమైన కేసులు పెట్టారో ఒక్కసారి చూడండి. ఆయన ఇక్కడ పార్టీ ఆఫీసులో ప్రెస్‌మీట్ పెట్టాడు. ఆయన ఐటెమ్ మీడియాలో వస్తే, దాన్ని వాట్సప్‌లో ఫార్వర్ట్ చేస్తే, అది కేసు. టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా ప్రెస్‌మీట్ పెడితే, దానికి సంబంధించిన వీడియోను ఫార్వర్డ్ చేశాడని మరో కేసు పెట్టారు.

తెలుగుదేశం పార్టీ ఉచిత ఇసుక అని చెప్పింది. కానీ, ఉచితంగా ఎక్కడిస్తున్నారు? మా ప్రభుత్వ ఆదాయంలో ప్రభుత్వానికి రూ.750 కోట్ల ఆదాయం వచ్చేది. ఇప్పుడు ప్రభుత్వానికి ఆదాయం లేదు. మరోవైపు ఉచిత ఇసుక ఇవ్వడం లేదు. ఇసుక దొరక్క భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చేస్తే, దానికి గోవర్ధన్ అన్న సంఘీభావం చెప్పారని మరో కేసు పెట్టారు. ఎంత దారుణం? వెంకటాచలం మాజీ జడ్పీటీసీ శేషయ్య అన్న మీద అక్రమంగా కేసు పెట్టి, జైలుకు పంపితే, దాన్ని నిరసిస్తూ, గోవర్ధన్ అన్న ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడితే, పోలీసులకు వ్యతిరేకంగా మాట్లాడాడని కేసు పెట్టారు. ఇది ఇంకా ఎంత దారుణం. కావలి నియోజవర్గం, కొలదిన్నెలో మా పార్టీ కార్యకర్తలపై తెలుగుదేశం పార్టీ వారు దాడులు చేస్తే, బాధితులను పరామర్శించి, పోలీసుల పక్షపాత వైఖరికి తాను ఎండగడితే దానిపైనా కేసు పెట్టారు. రాజకీయ పార్టీకి సంబంధించిన, తన మనుషుల మీద తెలుగుదేశం పార్టీ వారు దాడి చేస్తే, పోలీసులు అక్కడ పక్షపాతం చూపితే, దాన్ని ఎత్తిచూపితే కేసు పెట్టారు. ఇంకా మరో కేసు వింటే ఆశ్చర్యం కలుగుతుంది. 2024 ఎన్నికల సమయంలో లిక్కర్ పంచారని కేసు పెట్టారు. నిజానికి అప్పుడు ఎన్నికల సంఘం పర్యవేక్షణలో రాష్ట్రం ఉంది. వారి ఆ్యధ్వర్యంలో పరిపాలన సాగుతోంది. అప్పుడు పెట్టిన కేసుకు సంబంధించి, చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక, దర్యాప్తు పూర్తి చేసి, ఛార్జ్‌షీట్ కూడా వేశారు. ఏడాది తర్వాత తప్పుడు వాంగ్మూలాలతో మళ్లీ ఛార్జ్‌షీట్ లోకి వెళ్లి, గోవర్ధన్‌రెడ్డిని ఇరికిస్తున్నారు. ఎంత దారుణం. ఇది ప్రజాస్వామ్యమేనా? మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా? మరో కేసు. అక్రమంగా క్వార్జ్ తవ్వకాలు జరిపారని కేసు పెట్టారు. ఆయన ఒక మంత్రిగా పని చేశారు. ఆ కేసులో పస లేదని కోర్టు నిర్ధారించి, ఆ కేసులో ఏ1, ఏ2, ఏ 3కి ముందస్తు బెయిల్ ఇచ్చారు. ఆ కేసులో గోవర్ధన్ అన్న ఏ4. కానీ ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వకుండా జైల్లో పెట్టారు. ఈ కేసులో ప్రభుత్వం ఇచ్చిన విజిలెన్స్ రిపోర్ట్ చూస్తే.. అందులో ఇక్కడ తాటిపర్తి అనే గ్రామంలో ఎలాంటి క్వారీ తవ్వకాలు గడచిన నాలుగేళ్లుగా జరగడం లేదని వీఆర్వో సిద్ధం పుల్లయ్య చెప్పాడని ఆ రిపోర్టులో రాశారు. దాంతో ఆ కేసులో పస లేదని, ఏకంగా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. మైనింగ్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. చంద్రబాబునాయుడిలో శాడిజమ్ అనేది ఏ స్థాయిలో ఉందని చెప్పడానికి ఇవన్నీ నిదర్శనాలు. మరో కేసు.. మాగుంట శ్రీనివాస్‌రెడ్డి అనే ఎంపీ. ఆయనకు తెలియకుండా ఎవరో ఫోర్జరీ సంతకాలు పెట్టి, చట్టవిరుద్ధంగా మైనింగ్ చేశాడని, మా ప్రభుత్వ హయాంలోనే కేసు పెట్టి, ఎఫ్‌ఐఆర్ చేశాం. ఆ ఫోర్జరీ చేసిన వ్యక్తి చవ్వా చంద్రబాబునాయుడు. ఆయన టీడీపీకి చెందిన వ్యక్తి. కానీ ఆయన మీద కేసు పెట్టకుండా, కాకాణ గోవర్ధన్‌రెడ్డిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అప్పుడు మేము పెట్టిన కేసుకు సంబంధించి, వీరు వచ్చాక విజిలెన్స్ ఎంక్వైరీ చేసి, చవ్వా చంద్రబాబునాయుడిపై కేసు పెట్టకుండా, ఆయన సాక్ష్యంతో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీద కేసు పెట్టడం ఏమిటి? ఎంత దారుణమో చూడండి. గోవర్ధన్‌రెడ్డి అన్న ఇల్లు. రూ.100 కోట్ల రాజభవనం అని తప్పుడు ఆరోపణ చేశారు. మరి అదే ఈ ప్రభుత్వంలో ఇచ్చిన విజిలెన్స్ రిపోర్టులో చూస్తే.. ఆ ఇంటి విలువ రూ.6 కోట్ల నుంచి రూ.7 కోట్ల వరకు ఉంటుంది. అయినా ఆయన ఇంటి విలువ రూ.100 కోట్లు అని ఒక తప్పుడు ఆరోపణ చేయడం ధర్మమేనా? ఇలాంటివి మొత్తం 14 కేసులు పెట్టారు. ఒక కేసులో బెయిల్ వచ్చే సమయానికి మరో కేసు పెడుతున్నారు.

**చంద్రబాబూ.. వీటికేం చెబుతారు?:**

అయ్యా, చంద్రబాబుగారు మీ ఎమ్మెల్యేలే ఎంత హేయంగా మాట్లాడారో చూడండి. నిన్న గాక మొన్న మీ నగరి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే రోజా గురించి ఎంత హేయంగా మాట్లాడారు? ఎంత నీచంగా మాట్లాడారు. చెప్పడానికి సిగ్గు పడేలా మాట్లాడితే, చంద్రబాబు ఏం చేశారు?.

మొన్న కృష్ణా జడ్పీ ఛైర్మన్ ఉప్పాల హారిక కారుపై ఎంత దారుణంగా దాడి చేశారు? కారులో ఆమె, తన భర్త ఉండగానే, వారిని తిడుతూ, దాడి చేయడంపై ఏమంటారు? కారు అద్దాలు పగలగొట్టారు. కర్రలతో దాడి చేసి, దుర్భాషలాడారు. అన్యాయంగా తిట్టారు. దానికి మీ డిక్షనరీలో అర్థం ఏమిటి?. ఇంకా మా మాజీ మంత్రి రజనిపై ఎంత దారుణంగా మాట్లాడారు. దానికి ఏం చెబుతారు?.

**అంతులేని అవినీతి. ఎక్కడికక్కడ దోపిడి:**

రాష్ట్రంలో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అందరికీ తెలుసు. లిక్కర్ మాఫియా. ఎక్కడ చూసినా, ఆ ప్రాంత ఎమ్మెల్యేలే అందులో ఉంటున్నారు. వారే అక్కడ లిక్కర్ మాఫియా బాస్‌గా ఉన్నారు. వేలం పాట పాడి మరీ బెల్టుషాప్‌లు కేటాయిస్తున్నారు. అక్కడ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లతో లిక్కర్ అమ్ముతున్నారు. డీఐజీ ఆధ్వర్యంలోడీఎస్పీలు, డీఎస్పీల ఆధ్వర్యంలో సీఐలు.. ఇలా లంచాలు తీసుకొని ఎమ్మెల్యేలకు, చంద్రబాబుకు ఇంత అంటూ పంచుకుంటున్నారు.

రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చూసినా కూడా ఇసుక యధేచ్ఛగా దోచుకుంటున్నారు. ఇదే నెల్లూరు జిలాలో సివి క్రాంత్‌రెడ్డినథేచ్ఛగా దోచుకుంటున్నారు. ఇక్కడ లోకల్ లీడర్ వీపీఆర్ (వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి) ద్వారానే సిలికా అమ్మాలంట! ఎవరికీ కూడా మైనింగ్ పర్మిట్ ఇవ్వడం లేదు. ఇందులో నారా లోకేష్, చంద్రబాబుకు వీపీఆర్ లంచాలు పంపిస్తున్నాడు. ప్రతి మైన్స్‌లో కూడా ఎమ్మెల్యేను కలవాలి. కొంత పోలీసులకు ఇవ్వాలి. ఏ నియోజకవర్గంలో చూసినా విచ్చలవిడిగా పేకాట క్లబ్‌లు నడుపుతున్నారు. వెస్ట్ గోదావరి జిల్లాల్లో అయితే పేకాట క్లబ్‌లకే కోటి రూపాయలు ఇస్తున్నారు. నియోజకవర్గంలో ఏ పరిశ్రమ ఉన్నా కూడా ఎమ్మెల్యేకు, పోలీసులకు ఇంత డబ్బు ఇవ్వాల్సిందే. లేదంటే ఎమ్మెల్యే మనుషులను పంపించి పరిశ్రమల ప్రొడక్షన్ ఆపేస్తున్నారు. రాష్ట్రంలో ఈ స్థాయిలో అవినీతి జరుగుతున్నా ఎవ్వరూ మాట్లాడకూడదు. ఇంకా విచ్చలవిడిగా భూములను పప్పు బెల్లాలకు అమ్మినట్లు.. ఏకంగా 30 ఏళ్లు, 40 ఏళ్లు కాంట్రాక్ట్ అంటూ రూపాయికే ఎకరం పొలం కట్టబెడుతున్నారు. మరోవైపు సూపర్ సిక్స్, సూపర్‌సెవెన్ గాలికి వెగిరిపోయాయి.

**వైయస్సార్‌సీపీ నాయకులు. కేసుల పర్వం:**

ఇన్ని జరుగుతున్నా ప్రజల తరఫున ఏ గొంతు వినిపించకూడదని చెప్పి ఏకంగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జైలుకు పంపించారు. ఎంపీగా పని చేసిన దళిత నేత నందిగం సురేష్‌ను 190 రోజులు జైల్లో పెట్టాడు. మంత్రిగా పని చేసిన బీసీ నాయకుడు జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌ను జైలుకు పంపించారు. వల్లభనేని వంశీని ఒక కేసు అయిన తరువాత మరో కేసు పెట్టి చిత్రహింసలు పెట్టారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాలేజీలో కలిసి చదువుకున్నప్పుడు.. చంద్రబాబును చెప్పుతో కొట్టాడని చెప్పి, ఆయన కుమారుడు ఎంపీ మిథున్‌రెడ్డిని జైలుకు పంపించాడు. చిన్నప్పుడు జరిగిన ఘటను గుర్తు పెట్టుకొని ఎంత శాడిస్ట్‌గా వ్యవహరించాడో గమనించాలి. ఇన్ని సంవత్సరాల తరువాత ఆయన కొడుకును జైల్లో పెట్టించాడంటే ఈ మనిషిలోని విషం, రాక్షసత్వం ఎంత ఉందో చెప్పడానికి ఇదో నిదర్శనం. మరొకరు.. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఈయన చేసిన తప్పు ఏంటో తెలియదు. చంద్రబాబు సొంత నియోజకవర్గం చంద్రగిరికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎమ్మెల్యే కావడమే ఆయన చేసిన పాపం అన్నట్లుగా జైల్లో పెట్టించారు. 1983లో అప్పట్లో కాంగ్రెస్ పార్టీలోమంత్రిగా ఉండి పోటీ చేసి 17 వేల మెజారిటీతో ఓడిపోయారు. మళ్లీ 1989లో టీడీపీలో చేరి వాళ్ల మామ కాళ్లు పట్టుకొని కుప్పం నుంచి పోటీ చేశాడు. చంద్రగిరి తన చేతుల్లో నుంచి చేయిజారిపోయిందని భాస్కర్‌ను వేధించడం మొదలుపెట్టాడు. చివరకు భాస్కర్ కొడుకు మొన్ననే లండన్ నుంచి వచ్చాడు. ఆ పిల్లాడిపై కూడా కేసు పెట్టాడు. మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, పేర్ని నాని భార్యపై కూడా కేసు పెట్టి చిత్రహింసలే. అనిల్‌కుమార్ యాదవ్.. మీ జిల్లాకు పరిచయస్తుడైన వ్యక్తిని కూడా దొంగ కేసుల్లో ఇరికించాలని ప్రయత్నం చేస్తే ఆ కేసుల్లో దొంగ స్టేట్‌మెంట్లు తీసుకున్నారని, సాక్షి జడ్జి ముందు చెప్పాడంటే ఎంత దారుణంగా దొంగ కేసులు పెడుతున్నారో చెప్పడానికి ఇదో నిదర్శనం. ఇవి కాకుండా మా పార్టీ నాయకులు, కార్యకర్తలు తమకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తున్నా, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నా కూడా ఎవరినీ వదలకుండా వేల కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఎవ్వరినీ వదలం. చట్టం ముందు నిలబెడతాం ఇప్పటికైనా చంద్రబాబు మేలుకో. ఇప్పటికైనా తెలుసుకో అని చెబుతున్నా.. అలాగే మీ శాడిజం, మీ వైఖరి మార్చుకోమని కోరుతున్నా. అలా చేయకపోతే రేపు పొద్దున జరిగే పరిణామాలకు మాత్రం కచ్చితంగా బాధ్యత మీరే వహించాల్సి వస్తుందని చంద్రబాబుకు, ఆయన అడుగులకు మడుగులు ఒత్తే అధికారులందరికీ చెబుతున్నాను. కొంత మంది అధికారులు అనుకోవచ్చు మేం రిటైర్ అవుతాం. లేదా వీఆర్ఎస్ తీసుకొని విదేశాలకు వెళ్తామని అనుకోవచ్చు. అలాంటి వారందరికీ చెబుతున్నా సప్త సముద్రాల అవతల దాక్కున్నవదలి పెట్టం. రిటైర్ అయినా, వీఆర్ఎస్ తీసుకున్న కూడా ప్రతి ఒక్కరినీ పిలిపించి, మీరు చేసిన ప్రతి పనికి చట్టం ముందు నిలబెడతాం. తప్పు చేసిన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా శిక్ష పడేలా అడుగులు పడుతాయి' అని వైయస్ జగన్ హెచ్చరించారు.

## నేపాల్ బాక్సింగ్ విజేతకు అభినందనలు....



**(ప్రజా జ్యోతి న్యూస్) జూలై 31** వెల్దుర్తి మండలనికి చెందిన వై మహేష్ ఇటీవల జరిగిన జాతీయస్థాయి జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన చెందిన వై మహేష్ ను సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ పూలమాలలు వేసి శాలువతో సత్కరించి ఉన్నంత స్థాయికి ఎదగాలని వెల్దుర్తి పట్టణానికి చెందిన వై మహేష్ ను పేద మధ్య తరగతి కుటుంబంలో పుట్టి మంచి ఉన్నంత ఎదుగుదలకు ప్రోత్సహిస్తున్న వారి తండ్రి మద్దిలేటి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులందరికీ సిపిఐ పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్నమాదులు శివ.కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## భార్యాభర్తలు పదవి విరమణ

**మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి నిర్మలాదేవి. భర్త జింక వేణుగోపాల్ గారు కార్యనిర్వాహన ఇంజనీరింగ్**

**వెల్దుర్తి ప్రాజెక్టు డైరెక్టర్ లుక్ సార్ ఆధ్వర్యంలో**



**(ప్రజా జ్యోతి న్యూస్) జూలై 31 కర్నూలు జిల్లాలో** భార్యాభర్తలు ఇరువురు ఒకే రోజు పదవి విరమణ హర్షించదగిన విషయం వీరికి అందరూ శుభాకాంక్షలు తెలియజేసినారు వెల్దుర్తి ప్రాజెక్ట్ డైరెక్టర్ లుక్ సార్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ ప్రాజెక్ట్ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పాల్గొని గత 40 సంవత్సరాల నుంచి మహిళ శిశు సంక్షేమ వివిధ పదవుల నుంచి ఉన్నత పదవికి అవరోధిస్తూ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పదవి విరమణ చేస్తున్న ఇరువురికి మహిళ శిశు సంక్షేమ ఎంప్లాయిస్ అందరూ కలిసి ఘనంగా వీడుకోలు పలికినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వెల్దుర్తి మహిళ శిశు సంక్షేమ ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మొదలగువారు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ, బి.శ్రీనివాసులు గారికి ఘనంగా సన్మానం.

**ఏఎస్ఐ సేవలు పోలీసు యంత్రాంగం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది,**

**జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.**



**రాయచోటి, జులై 31 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన వాయల్పాడు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ, 2275 బి.శ్రీనివాసులు గారికి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు, పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ, బి.శ్రీనివాసులు గారికి, శాలువ, పులమాల వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ఏఎస్ఐ శ్రీనివాసులు పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ సుమారు 35 సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని ఎస్పీ గారు కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ త్వరగా అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.నన్ను ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలకడం, సత్కరించడం నా జీవితంలో ఎన్నటికీ మరువనని ఏఎస్ఐ శ్రీనివాసులు గారు ఎస్పీ గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) యం.వెంకటాద్రి గారు, ఆర్ఐ (అడ్మిన్) వి.జె.రామక్రిష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్, యం.తులసిరాం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు , పి.రాజా రమేష్, కె.రాజారెడ్డి, ఆర్ఎస్ఐ, బి.అమరనాథ్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఉన్న రెవిన్యూ సమస్యలును కూటమి ప్రభుత్వం త్వరలోనే పరిష్కారం చేసే దిశగా అడుగులు వేస్తుంది

**ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి మండిపల్లి**



**రాయచోటి జూలై 31 (ప్రజా జ్యోతి)** గురువారం రోజు సాయంత్రం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి రెవెన్యూ మరియు పోలీస్ అధికారులకు ప్రజలకు సకాలంలో రెవిన్యూ సమస్యలను తొందరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు..

# విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలపై ఆగస్టు 2న కలెక్టరేట్ వద్ద ధర్నా

-ఫ్యాప్టో నేతలు మాదన విజయకుమార్, జి.వి.సుబ్బారెడ్డి.

**బద్వేల్ జూలై 31 (ప్రజా జ్యోతి న్యూస్)** విద్యా రంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఆగస్టు 2వ తేదీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కడప జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, హెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం బద్వేల్ లోని స్థానిక ఎంఆర్సీ వద్ద ఫ్యాప్టో బద్వేలు ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతామని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి పెద్దలు విద్యారంగంపై పలు ప్రయోగాలను చేస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పేద, బడుగు, బలహీన వర్గాలు విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలల్లో పాలకుల విధానాల ఫలితంగా విద్యా బోధన కరువైందని, ఉపాధ్యాయులను అనునిత్యం బోధనేతర కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం పరిపాటిగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకే ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నదని ఆరోపించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి విద్యా శాఖలో అసంబద్ధాలను తొలగించాల్సింది పోయి, మండల విద్యాశాఖాధికారి-1 పోస్టులను ప్రభుత్వ ఉపాధ్యాయులకు కట్టబెట్టడం తగదన్నారు. సమస్య న్యాయస్థానంలో ఉండగానే ఆత్రుతగా ఉత్తర్వులను జారీ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. జీవో 72, 73, 74 లను అమలు చేసి పంచాయతీరాజ్ టీచర్లకు న్యాయం చేయాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీలలో రీఅపోర్షన్మెంట్ ద్వారా బదిలీ పొందిన ఉపాధ్యాయులకు, అప్గ్రేడ్ అయిన స్థానాలను కోరుకున్న ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు చెల్లించలేదని విమర్శించారు. జీతాలు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. 2024 జూలై 1వ తేదీ నాటికే 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ, గత పాలకులు, ప్రస్తుత పాలకులు ఇరువురూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తక్షణం పిఆర్సీని ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న మూడు డిఎ ల చెల్లింపులకు తక్షణం చర్యలు చేపట్టాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన గత పిఆర్సీ బకాయిలతోపాటు సరెండర్ లీవ్, ఏపీజిఎల్ఐ, డీఏ బకాయిలను చెల్లించాలన్నారు. హై స్కూల్ ప్లస్ లలో వెంటనే ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టి, వాటిని యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 2004 సెప్టెంబర్ ఒకటవ తేదీ కి ముందు విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియమితులైన వారందరికీ కేంద్ర ప్రభుత్వం మెమో



57ను అమలు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలన్నారు. అంతర్ జిల్లా బదిలీలను నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని, పరీక్షలు తెలుగులో కూడా రాసేందుకు అవకాశం కల్పించాలని వారు కోరారు. సూపర్ న్యూమరీ పోస్టులను ఏర్పాటు చేసి భాషోపాధ్యాయులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు గంజి పెంచలయ్య, టి.శివప్రసాద్, కె.సుధాకర్, ఎం.సుబ్బరాయుడు, ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, పి.చంద్రశేఖర్ యాదవ్, ఎస్.మస్తాన్ వలి, ఎన్.పవన్ కుమార్, ఎస్.బాలయ్య, ఆర్.రాజా, కొండయ్య, ఎ.లాజరయ్య, వెంకట సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి చిన్న సుబ్బారావు ను గెలిపించండి

**బద్వేల్ జూలై 31 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని ఆగస్టు నెల మూడో తేదీన జరగబోయే ఆర్యవైశ్య వర్తక సంఘం ఎన్నికలలో కొండపల్లి చిన్న సుబ్బారావును గెలిపించుకుందామని కనుమర్లపూడి శ్రీ రామచంద్ర వరప్రసాద్ పేర్కొన్నారు.. గురువారం ఆర్యవైశ్య వర్తుకులతో కలిసి వారు సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య వర్తకుల మనోభావాలను గౌరవించి అందరికీ విలువ నిచ్చే కొండపల్లి చిన్న సుబ్బారావు ఈసారి జరగబోయే ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నాడని కావున తామంతా కుర్చీ గుర్తుకు ఓటు వేసి కొండపల్లి చిన్న సుబ్బారావు అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని వారు పిలుపునిచ్చారు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో శ్రీ కొండపల్లి చిన్న సుబ్బారావుకు మరియు రైస్ మిల్ ప్రసాద్ అన్న కి మద్దతు ఇచ్చిన దాసరి జయరాం గ్రూప్ అందులో భాగంగా హాజరైన ఆర్యవైశ్య వర్తకులు దాస జయరామయ్య,చిందుకూరి హనుమంతు, వాకాటి తిరువెంగళయ్య,చిందుకూరి శివయ్య,చిందుకూరి కృష్ణయ్య, చిందుకూరి విజయ,చిందుకూరి సుధాకర్,చిందుకూరి ఎల్లయ్య, చిందుకూరి సుందరయ్య,బెస్త వేముల సుబ్బారావు,బెస్త వేముల నగేష్,బెస్త వేముల శీను,దాసా సుబ్బరాయుడు,చందా సుమన్,పరిటాల వెంకటేశ్వర్లు,పరిటాల వెంకట ప్రసాద్,పరిటాల వెంకటరమణ,వాకాటి నరసింహులు చెవుల సుబ్బారావు ,పరిటాల వెంకట కృష్ణయ్య సముద్రాల మల్లికార్జున,చిందుకూరి ఈశ్వరయ్య,చిందుకూరి మహేష్, చిందుకూరి చంద్రశేఖర్,చిందుకూరి మల్లికార్జున,అన్నం నాగరాజు, రాజాపరిటాల పద్మావతమ్మ,చిందుకూరి సరస్వతి



,చిందుకూరి శంకరయ్య అనంతరం కొండపల్లి చిన్న సుబ్బారావు కి మద్దతు తెలుపుతూ పలు కుటుంబాలు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులే కీలకం..

పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు కెప్టెన్ లాంటివారు..
విద్యారంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట...
అర్చన విద్యాసంస్థల యందు నాలుగు రోజుల పాటు జరిగిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల లీడర్ షిప్ డెవలెప్ మెంట్ ప్రోగ్రామ్ ముగింపు కార్యక్రమంలో మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి
కార్యక్రమంలో పాల్గొన్న అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి,నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరాజు..





**రాయచోటి జూలై31 (ప్రజా జ్యోతి)** పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులే కీలకమని రాష్ట్ర రవాణా, యువజన,క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం ఎగువ అబ్బవరం నందున్న అర్చన విద్యాసంస్థల యందు ఈనెల 28 నుండి నేటి వరకు నాలుగు రోజుల పాటు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లీడర్ షిప్ డెవలెప్ మెంట్ ప్రోగ్రామ్ పై రెండవ విడత శిక్షణా కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమ ముగింపు కార్యక్రమానికి మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు కెప్టెన్ లాంటి వారన్నారు. ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని పాఠశాల సర్వతోముఖాభివృద్ధి సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఎన్ రోల్మెంట్ ను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. పాఠశాలల అడ్మిషన్ల సమయాలలో సీట్లు అయిపోయాయని బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలన్నారు .ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చెందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రధానోపాధ్యాయులు ఒక పాఠశాల హృదయం లాంటి వారని, ఉపాధ్యాయ బృందానికి మార్గనిర్దేశం చేయడమే కాదు, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించే నాయకులన్నారు. ఇవాళ ఈ లీడర్షిప్ డెవలప్మెంట్ శిక్షణా కార్యక్రమం ద్వారా, మీ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని మరింత సమర్థవంతమైన మార్గదర్శకులుగా తీర్చిదిద్దుకోవడానికి అందమైన అవకాశం లభించిందన్నారు. మన ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారు విద్యను రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా భావిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణ కోసం మౌలిక వసతులను బలో పేతంచేస్తున్నారన్నారు.ఉపాధ్యాయులకు నూతన శిక్షణా కార్యక్రమాలు నైపుణ్య, నాయకత్వ అభివృద్ధికి కేంద్రబిందువులన్నారు.ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మీరు పొందే నాయకత్వ నైపుణ్యాలు మీరు ప్రధానోపాధ్యాయులుగా మీ పాఠశాలలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు బలమైన ఆయుధంగా నిలవాలని,ఉపాధ్యాయులతో కలిసి ముందుకు సాగి, విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంపు, ఫలితాల మెరుగుదల, తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాల్లో స్పష్టమైన పురోగతిని కనబర్చాలని ఆయన సూచించారు.ఈ అవకాశాన్ని సంపూర్ణంగా వినియోగించుకొని,ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆశయాన్ని ప్రతి పాఠశాలా ఒక ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం నిజం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి చేతులమీదుగా శిక్షణా సర్టిపికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సుబ్రమణ్యం, ఎ ఎం ఓ శమీఉల్లా, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు, అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి, రవి, మోహన్ నాయక్, ఆర్ పి లు లతో పాటు సుమారు 250 మంది ప్రధానోపాధ్యాయులు మరియు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

**రాయచోటిలో ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాలకు అర్చన విద్యాసంస్థల వసతులు ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రశంస**

రాయచోటిలోని అర్చన విద్యాసంస్థలు ప్రభుత్వ శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు అనువైన వేదికగా నిలుస్తున్నాయని రాష్ట్ర మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అర్చన విద్యాసంస్థలు అత్యాధునిక వసతులతో, సమగ్ర మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ శిక్షణా కేంద్రాలకు ఒక ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇక్కడి వాతావరణం, శిక్షణా మాదిరులు, సాంకేతిక వనరులు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయన్నారు.

**మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన అర్చన బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు..**

మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి కి అర్చన విద్యాసంస్థల కరెస్పాండెంట్ డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ విద్యాసంస్థల బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అర్చనబిఎస్సీ నర్సింగ్, ఎం ఎల్ టి, వెటర్నరీ విద్యార్థులచే గ్రూప్ ఫోటోను మంత్రి దిగారు.

# ఆగస్టు రెండు ఫ్యాప్టో ధర్నాను జయప్రదం చేయండి

**అన్నమయ్య జిల్లా జూలై 31 (ప్రజా జ్యోతి)** విద్య మరియు ఉపాధ్యాయరంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు రెండవ తేదీన అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా బిటిఏ జిల్లా అధ్యక్షులు రాయచోటి రవిశంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర లు కోరారు ఈరోజు వారు రాయచోటి కొత్తపేటలోని బిటిఏ కార్యాలయంలో ముఖ్య నాయకులు సమావేశంలో మాట్లాడుతూ విద్యారంగ మరియు ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని 12వ పిఆర్సి ప్రకటించలేదని 11 పి ఆర్ సి కి సంబంధించిన బకాయిలను ఇంతవరకు విడుదల చేయలేదని అలాగే పెండింగ్లో ఉన్న మూడు డీఏల లో ఒక్క డీఏ కూడా విడుదల చేయలేదని, ఇటీవల బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయలేదని సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ లను కూడా రద్దు చేయాలని పై సమస్యల పరిష్కారం కోసం జరిగే దర్నాను విజయవంతం చేయాలని వారు ఉపాధ్యాయులను కోరారు.



## రాయచోటి పట్టణం గున్నికుంట్ల రింగ్ రోడ్డు సమీపంలో వృద్ధ మహిళ అనుమానస్పద మృతి

వండాడి సరోజమ్మ వండాడి చిన్న వెంకటప్ప గా గుర్తింపు..

ఈమె వయసు సుమారు 70 సంవత్సరాలు..



**రాయచోటి జూలై 31 (ప్రజా జ్యోతి)** రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలో నివాసం ఉంటున్న వండాడి సరోజమ్మ.గత మూడు రోజులుగా కనిపించని సరోజమ్మ మా తల్లి సరోజమ్మ కనపడుటలేదని రాయచోటి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కొడుకు వెంకటరమణ.పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా గున్నికుంట్ల రింగ్ రోడ్డు సమీపంలో అనువాదస్పద స్థితిలో మృతదేహం లభ్యంమృతి చెందిన వృద్ధురాలు వండాడి సరోజమ్మగా గుర్తించిన పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందిద

## తాగినీటి పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టండి ఎమ్మెల్యే



**మదనపల్లె జూలై 31 (ప్రజా జ్యోతి)** మదనపల్లెలో రానున్న కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే షాజహాన్ భాష సూచించారు. మున్సిపల్ కార్యాలయ కమిషనర్ ఛాంబర్లో సచివాలయ సెక్రటరీలతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి ఎద్దడి నెలకొందన్నారు. ప్రజలకు తాగు నీటి కష్టాలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి, పెద్ద ఎత్తున బోర్లు డ్రిల్లింగ్ చేయాలన్నారు

## బేపారి బషీర్ ఖాన్ గారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య.



**రాయచోటి జూలై 31 (ప్రజా జ్యోతి)** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పెద్దాయన రాయచోటి సీనియర్ మైనారిటీ నేత బేపారి బషీర్ ఖాన్ గారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు వారు బషీర్ ఖాన్ గారి కుమారుడు మహమ్మద్ ఖాన్ ను మరియు కుటుంబ సభ్యులను కలసి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బషీర్ ఖాన్ గారితో తనకు ఉన్న సుదీర్ఘ సంబంధాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీ మరియు ప్రజల కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు ఈ కార్యక్రమం లొ హరిప్రసాద్, రసూల్ ఖాన్, గౌస్ పీర్,జబిఉల్లా తదితరులు పాల్గున్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన ఉద్యోగాలకు 112 మంది అభ్యర్థులు ఎంపిక



**అన్నమయ్య జిల్లా జూలై 31 (ప్రజా జ్యోతి)** బి కొత్తకోట టౌన్ స్థానిక రంగసముద్రం రోడ్డు నందు గల ఆదిత్య డిగ్రీ కళాశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు నుండి విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో కృష్ణవేణి గారు మరియు ఎంఈఓ రెడ్డి శేఖర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 284 మంది పాల్గొనగా 112 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను అందజేశారు. జాబ్ మేళాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఎల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ బి రాజేంద్ర నాయక్, డిస్టిక్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటేష్ కోఆర్డినేటర్ రేవతి, మరియు అధ్యాపకులు అభినందించారు.

## కనిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ మృతి



**అన్నమయ్య జిల్లా జూలై 31 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా, పెద్దమండెం మండలం, కలిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఆంగ్ల అధ్యాపకులు జె. శ్రీనివాసులు గురువారం రాత్రి మృతి చెందారు. కలిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ లెక్చరర్ శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యానికి గురై బాధపడుతున్నట్లు సమాచారం. ఆరోగ్యం మరింత విషమించడంతో తాను ఉంటున్న ఇంటిలోనే మృతి చెందినట్లు సహచర అధ్యాపకులు తెలిపారు. లెక్చరర్ మృతితో పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## బీసీ జనార్దన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన చమర్తి జగన్మోహన్ రాజు

గజమాలతో సత్కరించిన టీడీపీ శ్రేణులు




**రాజంపేట జూలై 31 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మాత్యులు , అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారి కి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యం లో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.జడ్పీటీసీ ఎన్నికల సంబంధించి ఒంటిమిట్ట లో కార్యకర్తల సమావేశం కోసం విచ్చేసిన ఆయనకు ఘనస్వాగతం పలికారు.

# ఎన్నికల కమిషనర్ ను కలిసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నేతల బృందం..

**అమరావతి జూలై 31 (ప్రజా జ్యోతి)** ఆగస్టు 12 న జరగబోయే స్థానిక సంస్థల ఉప ఎన్నికలపై వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి వైఎస్ఆర్ సిపి నేతలు మల్లాది విష్ణు,దేవినేని అవినాష్, ఎం ఎల్ఏ సి మొండితోక అరుణ్ కుమార్ ల బృందం రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నీలం సాహ్ని ని కలిసింది.ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించాలని ఈసీ కి వినతి పత్రం సమర్పించారు. ఆగస్టు 12 న జరగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించాలి: శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ ఆగస్టు 12 న జరగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించి ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేఖంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రతిపక్షనేత పర్యటనలను అడ్డుకుంటున్నారని, ముళ్ళకంచెలు, బారికేడ్లు పెట్టి అడ్డుకుంటున్నారన్నారు. తిరుపతి, తిరువూరు





,కుప్పంవంటి మున్సిపల్ ఉప ఎన్నికలలో దుర్మార్గంగా వ్యవహరించా రన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపించాలని పటిష్టమైన భద్రత కల్పించాలని,సిసి కెమెరాల నిఘా మధ్య ఎన్నికలు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీలను నామినేషన్లు వేయనీయకుండా అధికార పార్టీ నేతలు బెదిరింపులకు దిగుచున్నారని,ఆన్ లైన్ నామినేషన్ లకు అనుమతించాలని ఈసి ని కోరామని, సాఫ్ట్ వేర్ కూడా రెడీ గా ఉందని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే ఆన్ లైన్ నామినేషన్ల స్వీకరణ చేపట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని ఎన్నికల కమిషనర్ తెలిపారన్నారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, దౌర్జన్యాలకు అధికార పార్టీనేతలు పాల్పడుతున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన సమయంలో ప్రజలు గుణపాఠం చెపుతారని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఆగస్టు 02న అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు మరియు సిబ్బంది సేవలందించాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, జూలై 31 (ప్రజా జ్యోతి)** ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమం నిర్వహణకు సిద్ధంగా ఉండాలని, ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు మరియు సిబ్బంది సేవలందించాలని, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతిలోని సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ .... అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్, పేదరికం లేని సమాజం-పి-4 కార్యక్రమం, ఐ విఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమం పై మాట్లాడుతూ ఆగస్టు రెండున రైతుల ఖాతాలలో నగదు బదిలీ కార్యక్రమం జరుగుతుందని అన్ని జిల్లాల కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు పి 4 కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని మార్గదర్శి బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతం చేసి ఆగస్టు 15 కల్లా పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించిన వాటిపై సమీక్షిస్తూ అన్నా క్యాంటీన్లలో ఆహారం నాణ్యత క్యాంటీన్ నిర్వహణ



మునిసిపాలిటీ లలో చెత్త సేకరణ మహిళలకు పోలీసులు అందించే భద్రత మాదకద్రవ్యాల సమస్య లేకుండా చేయడం వంటి అంశాలలో ప్రజలందరూ సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన నీటి వనరుల మరమ్మత్తు పునరుద్ధరణ కార్యక్రమం లో జిల్లాలలోని నీటి వనరుల సంరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# లిఅధికారులు, స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యమే ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది...

**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామ పరిధిలో ఒక విషాద ఘటన చోటుచేసుకుంది కల్లూరు గ్రామం నందుగల శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ నందు నాలుగో తరగతి చదువుతున్నటువంటి తనూజ వయస్సు 9 సంవత్సరాలు తండ్రి తమ్మినేని వెంకట నాయుడు తల్లి నాగరత్నమ్మ ఈ ఇద్దరి దంపతులకు తనుజ రెండవ సంతానం. సాయంత్రం స్కూలు నుండి ఇంటికి ఆటోలో ప్రయాణిస్తున్నటువంటి తరుణంలో ఆటోలో నుండి జారి అదే ఆటో చక్రం కిందపడడం వల్ల అక్కడక్కడ మృతి చెందినట్లు చుట్టుపక్కల వారు చెప్పుకొస్తున్నారు ఇదంతా ఆటో డ్రైవర్ వల్లే ఒక నిండు ప్రాణం బలవ్వాల్సి వచ్చిందని కల్లూరు గ్రామ ప్రజలు చెప్పుకొస్తున్నారు. ఒక ప్రైవేట్ స్కూల్ నడుపుతున్నటువంటి యాజమాన్యానికి స్కూల్ పిల్లలను తరలించడానికి స్కూల్ బస్సులను ఏర్పాటు చేసుకోవాలో తప్ప ఈ విధంగా ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఆటోలలో తరలించడానికి స్కూల్ యాజమాన్యానికి అనుమతులు ఎవరిచ్చారు అంటూ గ్రామ ప్రజలకు ప్రశ్నించబోగా తరలిస్తున్నటువంటి ఆటోలలో ముగ్గురు లేదా నలుగురు అంతకుమించి తరలించకూడదన్న విషయం డ్రైవర్ కు తెలియదు అంటారా అలాంటిది దాదాపుగా ఒక్క ఆటోలో 15 నుంచి 20 మంది పిల్లలను ప్రతిరోజు ఆటోలలో తరలిస్తున్న విషయం తెలియదంటారా ఇవన్నీ తెలిసి కూడా అటు ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్నటువంటి ఆ చిట్టి తల్లి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఒక నిండు ప్రాణం బలయింది కానీ





ఆ బిడ్డను కన్న కుటుంబ కన్నీటి గోషను తీర్చేదెవరు ఎంతమంది పసిబిడ్డల ప్రాణాలు కోల్పోయిన స్కూల్ యాజమాన్యాలకు మాత్రం ఫీజులు చెల్లిస్తే చాలు పిల్లల భవిష్యత్తు పట్ల పిల్లల ప్రాణాల పట్ల ఏమాత్రం సంబంధం లేదన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలను గ్రహించి పలు మీడియా రంగాల ద్వారా యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్లిన ఏమాత్రం స్పందించకపోవడమే ఈరోజున ఒక నిండు ప్రాణం బలవ్వాల్సి జరిగింది.

# పదవీ విరమణ పొందిన పోలీసులకు ఘన సన్మానం

సేవలు చిరస్మరణీయమని ప్రశంసించిన

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్

**బాపట్ల జులై 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ముగ్గురు పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పూలమాలలు వేసి, దుశ్శాలువులతో సత్కరించి, ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎంతో ఒత్తిడితో కూడుకున్నదైనప్పటికీ, ప్రజలకు నేరుగా సేవలందించే గొప్ప బాధ్యతాయుతమైన బాధ్యత ఇది. ఇటువంటి ఉద్యోగాన్ని గౌరవంగా నిర్వహించి పదవీవిరమణ పొందడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి, ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది. అవసరమైనప్పుడు మీకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటాం అని భరోసా కల్పించారు.పదవీ విరమణ పొందిన అధికారులు వివరాలు:కాటూరి శ్రీనివాసరావు 1983లో సివిల్ కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, 42 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించిన శ్రీనివాసరావు గారు ప్రస్తుతం బాపట్ల స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్ఐగా పదవీ విరమణ పొందారు.ఆరవ వెంకట సత్యనారాయణ రెడ్డి 1992లో సివిల్ కానిస్టేబుల్‌గా చేరిన సత్యనారాయణ రెడ్డి గారు 34 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి, ప్రస్తుతం బాపట్ల స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్ఐగా పదవీ విరమణ పొందారు.రావూరి వెంకట శివ రెడ్డయ్య,1992లో ఏఆర్ కానిస్టేబుల్‌గా చేరిన శివ రెడ్డయ్య అనంతరం సివిల్ విభాగంలోకి మారి భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా




విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. విజయసారది, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దిన్, పదవీవిరమణ పొందిన పోలీసుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## లిరాయచోటిపట్టణపరిధిలో కాంట్రాక్ట్ పనులు

నిర్వహిస్తున్న యాజమాన్యంలో పనిచేస్తున్న కార్మికులలో పక్క రాష్ట్రాల నుండి వల సవచ్చినవారు మరియు పక్క జిల్లాల నుండి వచ్చిన వారు డేట్ సమర్పించాలిలి


బి వి చలపతి రాయచోటి అర్బన్ ఇన్స్పెక్టర్




**రాయచోటి జూలై 31 (ప్రజా జ్యోతి)** రాయచోటి పట్టణ పరిధిలో కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్న యాజమాన్యములకు తెలియజేయడమైనది ఏమనగా మీ యాజమాన్యంలో పనిచేస్తున్న కార్మికులలో పక్క రాష్ట్రాల నుండి వలసవచ్చినవారు మరియు పక్క జిల్లాల నుండి వచ్చిన వారు ఉన్నారని సమాచారం మేరకు, మీ వద్ద పనిచేస్తున్న ప్రతి కార్మికుని పూర్తి వ్యక్తిగత వివరాలు (పేరు, తండ్రి పేరు, పుట్టిన తేది, మొబైల్ నెంబర్, చిరునామా మొదలైనవి) మరియు వారి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా రికార్డు రూపంలో మీ వద్ద భద్రపర్చుకోవలెను.ఏదైనా కార్మికుడు నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొన్న సందర్భంలో, మీరు వారి వివరాలను మాకు అందించలేకపోతే మీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి.కాబట్టి, దయచేసి పై వివరాలను సేకరించి, వారంలోగా రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌కు స్వయంగా హాజరైగా లేదా ప్రతినిధి ద్వారా సమర్పించవలసిందిగా తెలియజేయడమైనది..

## తాగునీటి కోసం చిన్నమండెం ప్రజలకు బోర్ వెల్ ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు

శాశ్వత తాగునీటి కోసం కొబ్బరికాయ కొట్టి బోర్ వెల్ ను ప్రారంభోత్సవం



**చిన్నమండెం జూలై 31 (ప్రజా జ్యోతి)** చిన్నమండెం టౌన్, ఉర్దూ స్కూల్ వీధి లో త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని గ్రామస్తులకు శాశ్వత తాగునీటి స్కీం బోర్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు...ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## చాకిబండ గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి, పలువురు టిడిపి కార్యకర్తల ఇంటికి వెళ్లిన మంత్రి మండిపల్లి



**చిన్నమండెం జులై 31 (ప్రజా జ్యోతి)** గురువారం రోజు మధ్యాహ్నం చిన్నమండెం మండలం, చాకిబండ గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి పలువురు టిడిపి కార్యకర్తలను పరామర్శించి, పలువురు అభిమానులు ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.... ఈ కార్యక్రమంలో గ్రామంలోనీ టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు రాకకు అన్ని ఏర్పాట్లూ పూర్తి

జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



**జమ్మలమడుగు జూలై 31 (ప్రజా జ్యోతి)** సీఎం చంద్రబాబు రాక కోసం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. జమ్మలమడుగులో పర్యటన సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా పథకం సామాజిక పెన్షన్ల పంపిణీ, పీ-4 కార్యక్రమంతో పాటు టీడీపీ క్యాడర్ తోనూ సమావేశం కానున్నారని తెలిపారు. రూ.165 కోట్ల విలువైన పర్యాటక ప్రాజెక్టులకు కూడా సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. జమ్మలమడుగులోని ఓ రిసార్టులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, భూపేష్ రెడ్డి టీడీపీ నాయకులతో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడారు. శుక్రవారం ఒకటో తేదీ కావడంతో, జమ్మలమడుగులో సామాజిక పెన్షన్ల పంపిణీ కోసం సీఎం చంద్రబాబునాయుడు వస్తున్నారన్నారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పీ-4 మోడల్ సమావేశంలోనూ ఆయన పాల్గొంటున్నారన్నారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారని మంత్రి సవిత వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రాకతో కడప జిల్లాకు మహర్దశ పట్టిందన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగ అభివృద్ధితో పాటు పర్యాటక అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. శుక్రవారం గండికోటలో రూ.160 కోట్ల పర్యాటక ప్రాజెక్టుల పనులకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. అందులో రూ.80 కోట్లతో గండికోటను అభివృద్ధి చేయనున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో పర్యాటకం కీలకమని సీఎం చంద్రబాబునాయుడు భావిస్తుంటారన్నారు. అందుకే రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా చేపట్టనున్న పీ-4 మోడల్ తో బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. నియోజక వర్గంలో పీ-4లో అమలులో భాగంగా గూడెంచెరువు వద్ద ప్రజా వేదిక బంగారు కుటుంబాలు, మార్గదర్శకులు, ప్రజలతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారన్నారు. అనంతరం టీడీపీ కార్యకర్తలు, నాయకులతోనూ ప్రత్యేకంగా భేటీ కానున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు జోడు గుర్రాల్లా పరుగులు తీయిస్తున్నారన్నారు. దేశ విదేశాలు తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా ఏపీలో పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఆగస్టు 2 నుంచి అన్నదాత సుఖీభవ పథకం, అదే నెల 15వ తేదీ నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత వెల్లడించారు..

### సీఎం చంద్రబాబు రాకకు అంతా రెడీ

సీఎం చంద్రబాబు పర్యటన నిమిత్తం అన్ని ఏర్పాట్లూ సిద్ధం చేసినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తెలిపారు. జమ్మలమడుగులోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను, అనంతరం గూడెం చెరువు వద్ద ప్రజా వేదిక ఏర్పాట్లను పరిశీలించామన్నారు. పోలీసులు, ఇతర శాఖాధికారులు సమన్వయంగా సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయడానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com